ప్రజాశక్తి

శుక్రవారం 14 నవంబర్ 2025

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

సమ్మిట్‌కు ముందే..!

విదేశీ ప్రతినిధులతో సిఎం చంద్రబాబు

- రూ.3.65 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంఒయులు
- పారిశ్రామికవేత్తలతో నగరంలో చంద్రబాబు బిజీబిజీ

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

విశాఖలో ఈ నెల 14, 15న తలపెట్టిన సిఐఐ సమ్మిట్‌కు ఒక రోజు ముందే గురువారం 6 సంస్థల నుంచి రూ.3.65 లక్షల కోట్ల పెట్టుబడుల ఎంఒయులకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. బుధవారం రాత్రి వరకూ పారిశ్రామికవేత్తలతో సిఎం చంద్రబాబు, ఐటి మంత్రి నారా లోకేష్ బిజీబిజీగా గడిపారు. తాజా ఒప్పందాలతోనైనా విశాఖ ప్రజల జీవన అవసరాలు తీర్చే ప్రగతి దిశగా అడుగులు పడేనా అన్న చర్చ ప్రజానీకంలో సాగింది.

స్టార్ క్యాంపెయినర్ పాత్రలో చంద్రబాబు

'మా రాష్ట్రంలో వనరులు పుష్కలం.. పెట్టుబడులకు అనుకూలం...చౌకగా భూమి, విద్యుత్, రాయితీలు, పరిశ్రమలకు సింగిల్ విండో 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానంలో అనుమతులు' అంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు దేశ, విదేశాల్లో చేసిన ప్రచారమే గురువారం నాటి భేటీల్లోనూ కానవచ్చింది. ఆయన కృషితో సిఐఐ సమ్మిట్‌కు ముందే రూ.3.65 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చేశాయంటూ 'కూటమి' నేతలు, ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ మంత్రులు, ఎంఎల్‌ఎలు గురువారం ప్రచారాన్ని ఊదరగొట్టారు. శుక్ర, శనివారాల్లో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు, 410 ఎంఒయులు చేయాలనేది సిఐఐ లక్ష్యంగా ఉందని పలువురు చెబుతున్నారు. గురువారం రాత్రి వరకూ జరిగిన అవగాహనా ఒప్పందాలను చూస్తే.. రెన్యూ పవర్ రూ.82 వేల కోట్లు, ఈజోల్ రూ.19 వేల కోట్లు, లైవాన్ ప్రైవేట్ ఇండస్ట్రియల్ పార్క్ రూ.1200 కోట్లు, కోరమండల్ రూ.2 వేల కోట్లు, హీరో ఫ్యూచర్ ఎనర్జీ రూ.15 వేల కోట్లు, జూల్ రూ.1500 కోట్లు, ఇడిబి రూ.60 వేల కోట్లు పెట్టేందుకు ముందుకొచ్చాయి.

మెట్రో రైల్, రైల్వేజోన్.. .ఫ్లైఓవర్‌ల కదలిక ఏదీ ?

పెట్టుబడుల సదస్సు నేపథ్యంలోనూ విశాఖ మెట్రోరైల్ ప్రాజెక్టుకు రూ.12 వేల కోట్లపై ఎలాంటి చర్చా జరగడం లేదు. ఇన్వెస్టర్ కూడా ఎవ్వరూ ముందుకు రాలేదు. అలాగే విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్‌కు గజిట్ మిగతా 2లో..

సిఐఐ సమ్మిట్‌కు సిద్ధమైన వేదిక

నేటి నుంచే సిఐఐ సమ్మిట్

- ఉదయం 8.30 గంటలకే ప్రారంభం
- ముఖ్య అతిథిగా ఉప రాష్ట్రపతి సిపి.రాధాకృష్ణన్

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

శుక్ర, శనివారాల్లో జరుగనున్న 30వ భారత పరిశ్రమల సమాఖ్య భాగస్వామ్య సదస్సు నిర్వహణకు ఆంధ్రా యూనివర్సిటీ ఇంజినీరింగ్ కాలేజీ మైదానం సర్వం సిద్ధమైంది. భారత ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, సిఐఐ భాగస్వామ్యంతో సాగనున్న ఈ సదస్సుకు సంబంధించిన ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయి. సదస్సుకు ఆంధ్రప్రదేశ్ పెవీలియన్ ప్లీనరీ హాల్ ప్రధాన వేదికగా ఉండగా దానికి అనుబంధంగా వివిధ హాళ్లను ఏర్పాటు చేశారు. అక్కడ వివిధ ప్లీనరీ సెషన్లు జరగనున్నాయి.

రెండు రోజుల సిఐఐ సమ్మిట్‌లో భాగంగా 14న ఉదయం 8.30 గంటల నుంచి 10.30 గంటల వరకు ఆంధ్రప్రదేశ్ పెవీలియన్ ప్లీనరీ హాల్ 5లో ప్రారంభోత్సవ కార్యక్రమం జరగనుంది. భారత ఉప రాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్ ముఖ్య అతిథిగా పాల్గొనుండగా రాష్ట్ర గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్ గౌరవ అతిథిగా పాల్గొనున్నారు. అదే విధంగా కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖామాత్యులు పియూష్ గోయల్, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడులు కీలకోపాన్యాసం చేయనున్నారు. ఇంకా ఈ ప్రారంభోత్సవ మిగతా 2లో..

ఉమ్మడి విశాఖలో.. విజ్ఞాన వీచికలు

వార్త 4లో..

అమ్మ భాషకు అన్యాయం చేస్తే ఊరుకోం

వార్త 2లో..

కమిటీల్లో అన్యాయంపై తెలుగు తమ్ముళ్ల ఆగ్రహం

వార్త 6లో..

రమణారావు చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న లోకనాథం తదితరులు

రమణారావు ఆశయ సాధనకు కృషి

వర్ధంతి సభలో సిపిఎం నేతలు లోకనాథం, గంగారావు వార్త 5లో..

నౌకాదళ కార్యకలాపాలకు సంపూర్ణ సహకారం

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

విశాఖనే ఫ్యూచర్ సిటీ అని, ఉత్తమ పర్యాటక గమ్యస్థానంగా దీన్ని మార్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని సిఎం చంద్రబాబు అన్నారు. ఈస్టర్న్ నావల్ కమాండ్ కమాండింగ్ ఇన్ ఛీఫ్ వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లా గురువారం ఉదయం చంద్రబాబుతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా నౌకాదళ కార్యకలాపాలపై చర్చించారు. రక్షణ వ్యవస్థలో కీలకమైన భారత నౌకాదళానికి సేవలు అందించే కంపెనీలు, స్టార్టప్‌లను రాష్ట్రానికి ఆహ్వానించే అంశంపై ఇరువురి మధ్య చర్చ జరిగింది. ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా స్వదేశీ నౌకా నిర్మాణం, నౌకా సాంకేతికతకు తోడ్పాటును అందించేలా ప్రయత్నం చేస్తున్నట్లు సిఎం తెలిపారు. తూర్పు నావికా దళం నిర్వహించే ఫ్లీట్ రివ్యూలకు ప్రజల నుంచి వస్తున్న అనూహ్య స్పందనపైనా సమావేశంలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... విశాఖ అనేక అవకాశాలకు, ప్రతిష్టాత్మక సంస్థలకు కేంద్రం కాబోతుందని అన్నారు. విశాఖ భవిష్యత్ నగరంగా మారుతోందని, దానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం, మిగతా 2లో..

సరికొత్త పర్యాటకానికి బాటలు

మంత్రి కందుల దుర్గేష్

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : విశాఖలో జరుగుతున్న సిఐఐ సదస్సులో 98 సంస్థలతో పర్యాటక రంగంలో ఎంఒయులు కుదుర్చుకోనున్నామని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. గ్రీన్ పార్క్ హోటల్లో గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో సరికొత్త పర్యాటకానికి బాటలు వేస్తున్నామని వెల్లడించారు.

మాయా వరల్డ్ సందర్శనలో దుర్గేష్

విశాఖపట్నంలో శుక్ర, శని వారాలలో నిర్వహిస్తున్న సిఐఐ సదస్సులో భాగంగా విశాఖకు చేరుకున్న ఆయన గ్రీన్ పార్క్ హోటల్‌లో మీడియాతో పర్యాటక రంగ విశేషాలను పంచుకున్నారు. విశాఖపట్నం, అమరావతి, తిరుపతిల్లో ప్రాంతీయ పెట్టుబడిదారుల సదస్సులు నిర్వహించి పర్యాటక రంగంలో పెట్టుబడులు ఆహ్వానించామన్నారు. ఇప్పటివరకు దాదాపు రూ.12 వేల కోట్లకుపైగా పర్యాటక రంగ పెట్టుబడులు సాధించామన్నారు. ఈ భాగస్వామ్య సదస్సులో భాగంగా రాష్ట్రం మొత్తం పర్యాటక రంగంలో 98 ఒప్పందాలు చేసుకుంటున్నామని తెలిపారు. అన్ని పర్యాటక విభాగాలను సద్వినియోగం చేసుకుంటున్నామన్నారు. సముద్రతీరంలో వెల్ నెస్ సెంటర్లు, ఎకో టూరిజంలో సమూల మార్పులు తీసుకొస్తున్నామని స్పష్టం చేశారు. పర్యాటక రంగంలో మెగా, అల్ట్రా మెగా ప్రాజెక్టులతో పాటు 2, 3 స్టార్ హోటళ్లు తెస్తున్నామని తెలిపారు. అన్ని వర్గాల మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి..

సమ్మిట్‌కు ముందే..!

నోటిఫికేషన్ కూడా ప్రభుత్వం తేలేకపోవడం కనిపిస్తోంది. విశాఖ ప్రజానీకాన్ని పట్టిపీడిస్తున్న ప్రధానమైన ట్రాఫిక్ సమస్యకు కేంద్రాలుగా ఉన్న ఇసుకతోట, హనుమంతువాక, చంద్రంపాలెంల వద్ద ఫ్లై ఓవర్ల నిర్మాణ పనులు కనీసం ఇంతవరకూ ప్రారంభం కాకపోవడంపై ప్రజానీకంలో తీవ్రస్థాయిలో చర్చ సాగుతోంది. రూ.లక్షల కోట్ల పెట్టుబడుల ప్రవాహంలో విశాఖ అభివృద్ధి ఎక్కడ ? అనే చర్చ నడుస్తోంది.

సరికొత్త పర్యాటకానికి బాటలు

వారికి అందుబాటులో పర్యాటకం ఉంటుందని హామీ ఇచ్చారు. పర్యాటకుల భద్రతకు పెద్దపీట వేస్తున్నామని విభిన్న పర్యాటక ప్రక్రియలకు శ్రీకారం చుట్టామని తెలిపారు. పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పన, నూతన పర్యాటక పాలసీ 2024-29తో పర్యాటక రంగానికి ఊతం వచ్చిందని ఈ సందర్భంగా మంత్రి వివరించారు.

టియు 142, మాయా వరల్డ్ సందర్శన

సాయంత్రం ఆర్‌కె బీచ్‌లోని టియు 142 యుద్ధ విమాన మ్యూజియం, అదే ఆవరణలో నూతనంగా ఏర్పాటుచేసిన 'మాయా వరల్డ్'లను మంత్రి దుర్గేష్ సందర్శించారు. తదుపరి ఇటీవలే ప్రారంభించిన హెలికాప్టర్ మ్యూజియానికి వెళ్లారు. వాటి విశిష్టతను విఎంఆర్‌డిఎ చైర్మన్ ఎంవి.ప్రణవ్ గోపాల్ మంత్రికి వివరించారు. కార్యక్రమంలో విఎంఆర్‌డిఎ అధికారులు, సిబ్బంది, మాయా వరల్డ్ ప్రతినిధి రమణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నౌకాదళ కార్యకలాపాలకు సంపూర్ణ సహకారం

నేవీ కలిసి పనిచేయాలని అన్నారు. విశాఖ నాలెడ్జ్ ఎకానమీ కేంద్రంగా కానుందని... ఇదే సమయంలో విశాఖను అత్యుత్తమ టూరిజం సెంటర్‌గా కూడా తీర్చిదిద్దేలా ప్రణాళికలు అమలు చేస్తున్నామని సిఎం తెలిపారు. దీనికి తూర్పు నావికాదళం సహకారాన్ని అందించాలని కోరారు. నేవీ అంటే కేవలం ఫైటింగ్ ఫోర్స్ మాత్రమే కాదని... నావికా దళ విజ్ఞానాన్ని ప్రజలకు చేరువ చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. నేవీ మ్యూజియం వంటివి ఏర్పాటు చేయడం ద్వారా యువతకు రక్షణ రంగంపై అవగాహన కల్పించాలని చెప్పారు. నేవీ చేపట్టే వివిధ ప్రాజెక్టులకు, కార్యకలాపాలకు అవసరమైన భూమిని ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.

నేటి నుంచే సిఐఐ సమ్మిట్

సమ్మిట్ స్టాల్స్ వద్ద ప్రాజెక్టుల నమూనాలు

(మొదటి పేజీ తరువాయి..) కార్యక్రమంలో కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, భూపతిరాజు శ్రీనివాస వర్మ, రాష్ట్ర మంత్రులు నారా లోకేశ్, నాదెండ్ల మనోహర్, టిజి.భరత్, సిఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీ, పలువురు పరిశ్రమల ప్రతినిధులు, రాష్ట్ర మంత్రులు పాల్గొనున్నారు.

అనంతరం 10.30 గంటల నుండి 11.45 గంటల వరకు ఓపెనింగ్ ప్లీనరీ కార్యక్రమం జరుగుతుంది. గౌరవ అతిథులుగా కేంద్రమంత్రి పియుష్ గోయల్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొంటారు. అలాగే పలువురు పరిశ్రమల ప్రతినిధులు హాజరవుతారు. అదే సమయంలో వివిధ కాన్ఫరెన్స్ హాల్స్‌లో వివిధ ప్లీనరీ సెషన్లు జరగనున్నాయి.

రెండో రోజు కార్యక్రమంలో భాగంగా ఉదయం 9.30 గంటల నుండి సాయంత్రం వరకూ వివిధ ప్లీనరీ హాల్స్‌లో పలు ప్లీనరీ సెషన్లు జరగనున్నాయి. అనంతరం సాయంత్రం 5 గంటల నుండి 5.45 గంటల వరకు సిఐఐ భాగస్వామ్య సదస్సు ముగింపు వేడుక ఉంటుంది. కాగా రెండు రోజుల సిఐఐ భాగస్వామ్య సదస్సుకు సంబంధించి ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున భారీ ఏర్పాట్లు చేసింది. సమ్మిట్‌లో వివిధ సంస్థలతో రాష్ట్ర ప్రభుత్వం పలు అవగాహనా ఒప్పందాలు కుదుర్చుకోనుంది. ఇప్పటికే గురువారం పలు ఎంఒయులు కుదిరాయి.

పోర్టులో ముగిసిన నిఘా వారోత్సవాలు

మాట్లాడుతున్న అంగముత్తు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : విశాఖపట్నం పోర్ట్ అథారిటీలో నిఘా అవగాహనా వారోత్సవాలు గురువారం ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమానికి పోర్ట్ చైర్మన్ డాక్టర్ ఎం.అంగముత్తు, పోర్టు ముఖ్య నిఘా అధికారి అరుణ్ ప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అంగముత్తు మాట్లాడుతూ అందరూ కలిసిమెలిసి, నిష్పాక్షికతతో పని చేయడం ద్వారా పోర్టు, డిసిఐ సంస్థలు మరింత ఉన్నతస్థాయికి ఎదుగుతాయని పేర్కొన్నారు. నిఘా అవగాహనా వారోత్సవాలు సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖనం, క్విజ్, ఎలోక్యూషన్ వంటి వివిధ పోటీలలో విజేతలైన విద్యార్థులు, ఉద్యోగులకు ఆయన బహుమతులు ప్రదానం చేశారు.

కార్యక్రమంలో పోర్టు డిప్యూటీ చైర్మన్ దుర్గేశ్ కుమార్ దూబే, కార్యదర్శి టి.వేణు గోపాల్, డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (అడిషనల్ చార్జ్) ఎమ్‌డి, సిఇఒ కెప్టెన్ ఎస్.దివాకర్, సీనియర్ అధికారులు హాజరయ్యారు.

SRI SWAMY VIVEKANANDA COLLEGE OF EDUCATION
Sriharipuram, Visakhapatnam.
Cell : 8919732172, 9059062990

B.Ed. Admissions Notification Category A & B
Applications are invited from eligible candidates for the academic year 2025-26 under management & spot admission seats in to B.Ed., Application forms are available at college EWS Seats are available.
Last Date for Submission of application
15-11-2025.
Correspondent

పెట్టుబడులను ఆకర్షిస్తున్న ఆంధ్ర

ఎంవిపి.కాలనీ : ప్రపంచ వ్యాప్తంగా పెట్టుబడులను ఆంధ్రప్రదేశ్ ఆకర్షిస్తోందని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. రాష్ట్రం వైబ్రంట్ స్టేట్‌గా విరాజిల్లుతోందని చెప్పారు. సిఐఐ భాగస్వామ్య సదస్సు ప్రాంగణంలో ఏర్పాట్లను ఆయన గురువారం పరిశీలించారు. ఏర్పాట్లు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ సిఐఐ భాగస్వామ్య సదస్సుకు ముందు, తరువాత అనే రీతిలో అభివృద్ధి జరుగుతోందన్నారు. సమర్థవంతమైన నాయకుడు చంద్రబాబుపై నమ్మకంతో పారిశ్రామికవేత్తలు రాష్ట్రానికి వస్తున్నారని పేర్కొన్నారు.

రూ.82 వేల కోట్లతో రెన్యూ భారీ పెట్టుబడి

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : డీకార్బనైజేషన్ సొల్యూషన్స్ కంపెనీ అయిన రీన్యూ ఎనర్జీ గ్లోబల్ పిఎల్‌సి (రెన్యూ) ఆంధ్రప్రదేశ్‌లో రూ.82 వేల కోట్ల భారీ పెట్టుబడులు పెట్టనున్నట్లు సంస్థ చైర్మన్ అండ్ సిఇఒ సుమంత్ సిన్హా తెలిపారు. గురువారం మధ్యాహ్నం నోవాటల్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆ పెట్టుబడుల వివరాలు తెలిపారు. తాజా పెట్టుబడుల ద్వారా నూతనంగా 6జి డబ్ల్యు పవర్ ఇంగట్-వేఫర్ ప్లాంట్ (సోలార్ తయారీ), 2జి డబ్ల్యు పంప్డ్ హైడ్రో ప్రాజెక్ట్, 300 కెటిపిఎ గ్రీన్ అమ్మోనియా సదుపాయం, 5జి డబ్ల్యు హైబ్రిడ్ ప్రాజెక్టులు (విండ్-సోలార్,సోలార్-బిఈఎస్ఎస్) నెలకొల్పనున్నామని తెలిపారు.

తద్వారా రాష్ట్రంలో 10 వేలకు పైగా ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగాలు లభిస్తాయని తెలిపారు. ఈ పెట్టుబడి రాష్ట్రంలోని పునరుత్పాదక ఇంధన రంగం, తయారీ, నిల్వ సామర్థ్యాలను బలోపేతం చేస్తుందని కంపెనీ చైర్మన్ సుమంత్ సిన్హా తెలిపారు.

రోడ్డు భద్రతపై అవగాహన

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : రోడ్డు భద్రతపై చిన్నారుల్లో చిన్నప్పటి నుంచే అవగాహన పెంచేందుకు వైజాగ్‌లోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులు ఒక అడుగు ముందుకు వేశారు. హోండా మోటార్ సైకిల్ అండ్ స్కూటర్ ఇండియా సహకారంతో వైజాగ్‌లోని సేఫ్టీ డ్రైవింగ్ ఎడ్యుకేషన్ సెంటర్‌లో నిర్వహించిన రోడ్ సేఫ్టీ కిడ్స్ కార్నివాల్‌లో వారు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ ప్రత్యేక కార్నివాల్‌లో విద్యార్థులు కేవలం ఉపన్యాసాల ద్వారా కాకుండా ఆకర్షణీయమైన, ఆనందదాయకమైన కార్యకలాపాల ద్వారా సురక్షితమైన రోడ్డు అలవాట్లు, ట్రాఫిక్ నిబంధనలు, చిహ్నాల గురించి ఆసక్తిగా తెలుసుకున్నారు. చిన్న వయస్సులోనే రోడ్డు భద్రత ప్రాముఖ్యతను వక్తలు నొక్కిచెప్పారు.

Applications are invited for B.Ed., Admissions Under Spot & Management Quota - 2025-27.
Eligibility as per APSHE Instructions.
Interested candidates can apply on or before 17-11-2025.
For details Contact: **CATHERINE COLLEGE OF EDUCATION,**
Galli Road, Vidyamarg, Bheemunipatnam,
Visakhapatnam Dist. AP. College Code: CATH
e-mail: catherinebheemili@gmail.com, Phone: **9133349304.**

అమ్మ భాషకు అన్యాయం చేస్తే ఊరుకోం

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : ఆంగ్లభాషకు తాము వ్యతిరేకం కాదని, కానీ అమ్మభాషకు అన్యాయం జరిగితే సహించబోమని పలువురు కళాకారులు ప్రతిజ్ఞ చేశారు. మాతృభాషలో ప్రాథమిక విద్య మన బిడ్డల హక్కు అంటూ తెలుగు దండు ఆధ్వర్యంలో జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద చేపట్టిన టిట్టిభ సత్యాగ్రహం నాలుగో రోజైన గురువారం కొనసాగింది. నగరంలోని పలువురు కళాకారులు హాజరై నిరసన దీక్షకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా తెలుగు దండు అధ్యక్షుడు పరవస్తు ఫణిశయన సూరి మాట్లాడుతూ, తెలుగుభాష పరిరక్షణలో కూటమి ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తోందన్నారు. ఏడాదిన్నర పాలన గడిచినా నేటికీ 'మాతృభాషాభివృద్ధి ప్రాధికార సంస్థ' ఊసెత్తడం లేదన్నారు.నిరసన దీక్షకు సంఘీభావం తెలిసిన పలువురు కళాకారులు మాట్లాడుతూ, తెలుగుభాష బతికితేనే కళలు వర్ధిల్లుతాయని, కళాకారులకు జీవనోపాధి దొరుకుతుందన్నారు. తెలుగుభాషను రక్షించి భావితరాలకు అందిద్దామన్నారు. కార్యక్రమంలో సాహితీవేత్తలు డి.వి.సూర్యారావు, కొచ్చెర్లకోట సత్యనారాయణ మూర్తి, రాజమన్నార్, జె.టి.రామారావు, రవిమోహన్, గిరిబాబు, శివజ్యోతి, నాగేంద్ర మణి, ఏలూరి లక్ష్మీ, బాదం మణికుమారి, సన్యాసిరావు, బాబూరావు, అల్లు వెంకటరమణ, డప్పు సముద్రం, అనూషారాణి పాల్గొన్నారు.

బీచ్‌రోడ్డులో పారిశుధ్య పరిశీలన

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ.: సిఐఐ భాగస్వామ్య సదస్సుకు విశాఖ వస్తున్న ప్రతినిధులకు, అతిథులకు ఆహ్లాదం కలిగించేలా బీచ్‌ను సుందరంగా తీర్చిదిద్ది, నిరంతరం పారిశుధ్య పనులు చేపట్టాలని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు ఆదేశించారు. గురువారం ఆర్‌కె బీచ్ పరిసర ప్రాంతాలో బీచ్ పరిశుభ్రతను పరిశీలించారు. బీచ్ శాండ్‌లో వ్యర్థాలను ఎప్పటికప్పుడు ఏరేయాలని, పరిసరాలను పరిశుభ్రపరచాలని ఆదేశించారు.

AMG COLLEGE OF EDUCATION FOR WOMEN
Bheemunipatnam, Visakhapatnam
Ph. No :+91 9494374038
Few B.Ed. Seats Remaining (Convenor & Management)
Minimum 50% marks in Bachelors/ Masters may apply.
A.P.Ed.CET not compulsory, Hostel facility is also available
Interested candidates may contact the above number for admissions with all relevant original certificates on or before 17.11.2025

జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు
నర్సీపట్నం
OS.No. 44/2025 I.A.No. 51/2025

బిట్వీన్:
పసగడుగుల రాంబాబు . . . పిటీషనరు
అండ్:
గొలుగూరి విజయలక్ష్మి
గొలుగూరి మాధురి
గొలుగూరి లక్ష్మి ప్రసన్న . . . రెస్పాండెంట్లు

పబ్లిక్ నోటీసు

పైనెంబరు దావాలో శ్రీ నర్సీపట్నం జూనియర్ సివిల్ జడ్జి కోర్టు వారు ఎన్నిసార్లు నోటీసులు పంపినప్పటికి, తీసుకోనందున, ఈ ప్రకటన ద్వారా సదరు కోర్టు వారు ఎదుట తేదీ 15-12-2025న హాజరు కావాల్సిందిగా ఆర్డరు వేసి యున్నారు. కావున **తేది: 15-12-2025న** కోర్టు వారి ఎదుట హాజరుకాని యెడల మిమ్మలను ఎక్స్‌పార్టీ చేసి పిటీషనరు పేరన డిక్రీ జారీ చేయగలందులకు ఈ నోటీసు ద్వారా తెలియపరడచమైనది.

CHUKKALA SREENIVASA RAO
Advocate, Mainroad,
Makavarapalem,
Anakapalli Dist
Cell : 9603243454
Narsipatnam
Dt. 13-11-2025

పత్రిక ప్రకటన
ఫారం నెం. ఐ.ఎన్.సి-26

సెంట్రల్ గవర్నమెంట్, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, ప్రాంతీయ డైరెక్టర్, సౌత్ ఈస్ట్ రీజియన్, హైదరాబాద్ సమక్షంలో కంపెనీల చట్టం, 2013 లోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) మరియు కంపెనీలు (ఇన్‌కార్పొరేషన్) రూల్స్, 2014 లోని రూల్ 30 యొక్క సబ్-రూల్ (5) లోని క్లాజ్ (ఎ) విషయంలో

మరియు

ప్రకృతి అవెన్యూస్ ప్రైవేట్ లిమిటెడ్ (CIN: U45209AP2011PTC114773) విషయంలో, దీని రిజిస్టర్డ్ కార్యాలయం డోర్ నెం. 47-10-25/1, సాయి ట్రేడ్ సెంటర్, 2వ ఫ్లోర్, 2వ లేన్, ద్వారకానగర్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్, ఇండియా, 530016

... పిటిషనర్/దరఖాస్తుదారు.

సాధారణ ప్రజలకు ఈ నోటీసు ద్వారా తెలియజేయడమేమంటే, కంపెనీ తన రిజిస్టర్డ్ కార్యాలయాన్ని "ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం" నుండి "తెలంగాణ రాష్ట్రానికి" మార్చడానికి వీలుగా, కంపెనీల చట్టం, 2013 లోని సెక్షన్ 13 ప్రకారం మెమోరాండం ఆఫ్ అసోసియేషన్ (MOA) మార్పును ధృవీకరించడానికి సెంట్రల్ గవర్నమెంట్‌కు దరఖాస్తు చేసుకోవాలని ప్రతిపాదిస్తోంది. ఈ మార్పు అక్టోబర్ 15, 2025 న జరిగిన అసాధారణ సర్వసభ్య సమావేశంలో ఆమోదించబడిన ప్రత్యేక తీర్మానం ప్రకారం జరుగుతుంది.

కంపెనీ రిజిస్టర్డ్ కార్యాలయం యొక్క ప్రతిపాదిత మార్పు ద్వారా ఎవరి ప్రయోజనం అయితే ప్రభావితం అయ్యే అవకాశం ఉందో, ఆ వ్యక్తి ఈ నోటీసు ప్రచురించబడిన తేదీ నుండి పద్నాలుగు (14) రోజులలోపు తన అభ్యంతరాలను, తన ఆసక్తి యొక్క స్వభావం మరియు వ్యతిరేకతకు గల కారణాలను పేర్కొంటూ అఫిడవిట్‌తో, ఎంసీఏ-21 పోర్టల్ (www.mca.gov.in) లో పెట్టుబడిదారుల ఫిర్యాదు ఫారం దాఖలు చేయడం ద్వారా గానీ లేదా రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా ప్రాంతీయ డైరెక్టర్, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, సౌత్ ఈస్ట్ రీజియన్, 3వ ఫ్లోర్, కార్పొరేట్ భవన్, బండ్లగూడ, నాగోల్, తట్టి అన్నారం విలేజ్, హయత్ నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్-500068, తెలంగాణ వారికి పంపవచ్చు. ఈ అభ్యంతరాల కాపీని కింద పేర్కొన్న రిజిస్టర్డ్ కార్యాలయం చిరునామాలో దరఖాస్తుదారు కంపెనీకి పంపాలి:

రిజిస్టర్డ్ కార్యాలయం: డోర్ నెం. 47-10-25/1, సాయి ట్రేడ్ సెంటర్, 2వ ఫ్లోర్, 2వ లేన్, ద్వారకానగర్, విశాఖపట్నం-530 016, ఆంధ్రప్రదేశ్, ఇండియా

దరఖాస్తుదారు తరపున మరియు వారి కోసం ప్రకృతి అవెన్యూస్ ప్రైవేట్ లిమిటెడ్

సం/- **మెడికొండూరి అంజిబాబు**
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 00527273

స్థలం : విశాఖపట్నం
తేది : 14-11-2025

బిర్సాముండా స్ఫూర్తితో జల్, జమీన్, జంగిల్ హక్కులపై పోరాటం

• ఆదివాసీలకు సంఘం నేతలు సత్యనారాయణ, సురేంద్ర పిలుపు

ప్రజాశక్తి -గాజువాక : ఐదో షెడ్యూల్ ప్రాంతంలోని ఆదివాసీలకు జల్, జమీన్, జంగిల్‌పై పూర్తి అధికారాల కోసం ఆదివాసులంతా పోరాడాలని గిరిజన ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె. సత్యనారాయణ. ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర పిలుపునిచ్చారు. కంచరపాలెం బొట్టా నర్సింగరావు భవన్‌లో బిర్సాముండా 150 జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, జల్ ,జమీన్, జంగిల్‌పై ఆదివాసీలకు హక్కు కోసం బిర్సాముండా పోరాడి నాడు సాధిస్తే, నేడు బిజెపి, టిడిపి ప్రభుత్వాలు వాటిని కాలరాస్తూ, మన్యంపై హక్కులను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడుతున్నాయని మండిపడ్డారు. పాడేరు ఏజెన్సీలో హైడ్రో పవర్ ప్రాజెక్టుల నిర్మాణానికి అదానీ, నవయుగ కంపెనీలతో ఒప్పందం చేసుకుని జారీ చేసిన జిఒలు 2, 13, 51 తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు జిఒ 3 రద్దు తర్వాత మెగా డిఎస్‌సిలో పోస్టుల భర్తీతో ఐదు వేల ఉద్యోగాలను గిరిజన యువత కోల్పోయారన్నారు. మన్యంలో శతశాతం ఉద్యోగావకాశాలను కల్పిస్తూ జిఒ 3 ప్రయోజనాలను కల్పిస్తామని ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర సహాయకార్యదర్శి కె.చిన్నం నాయుడు, రాష్ట్ర కమిటి సభ్యులు కె.చిట్టిబాబు ,ఆదివాసీ గిరిజన సంఘం విశాఖ జిల్లా కమిటి సభ్యులు కె.కోటిబాబు పాల్గొన్నారు

బిర్సాముండాకు నివాళులర్పిస్తున్న నేతలు

మహిళా సాధికారతకు ప్రాధాన్యత

ప్రజాశక్తి-ములగాడ: మహిళా సాధికారత సాధనలో మల్కాపురం సెయింట్ ఆన్స్ కళాశాల అగ్రభాగంలో ఉందని ప్రాామాజిక కార్యకర్త మేరీ స్టెల్లా నారాయణ్ అన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాల స్వర్ణోత్సవ బ్యానర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మహిళలు సమాజంలో కీలక పాత్ర పోషించినప్పుడే దేశం త్వరితగతిని పురోభివృద్ధి సాధిస్తుందన్నారు.

1976లో ప్రారంభమైన సెయింట్ ఆన్స్ కళాశాల పారిశ్రామిక ప్రాంతంలోని మొదటి మహిళా కళాశాల అని, గడచిన 50ఏళ్లుగా కొన్ని వేలమంది మహిళలను విద్యావంతులుగా, వివిధ రంగాల నిపుణులు, నేతలుగా తయారు చేసిందన్నారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ ప్రేమ కుమారి అధ్యక్షతన కార్యక్రమంలో కళాశాల పూర్వ ప్రిన్సిపల్స్ సిస్టర్ బెల్సి, సిస్టర్ క్రిస్టి, కళాశాల కరస్పాండెంట్ సిస్టర్ గెసిల్లా, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సిస్టర్ క్యాస్లిన్ పాల్గొన్నారు విద్యార్థినులు ఫ్లాష్ మాబ్ ఆకట్టుకుంది.

కార్యకర్తలే టిడిపికి వెన్నెముక

ప్రజాశక్తి-గాజువాక : క్రమశిక్షణ కలిగిన కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి వెన్నెముక అని గాజువాక ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అన్నారు. గురువారం స్థానిక టిడిపి కార్యాలయంలో నూతన కమిటీ ప్రమాణస్వీకారం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పార్టీ కోసం కష్టబడిన ప్రతి కార్యకర్తకూ టిడిపి అండగా నిలుస్తుందని భరోసానిచ్చారు.

సంపదను సృష్టించి, నవ్యాంధ్రను స్వర్ణాంధ్రగా తీర్చిదిద్దడంతోపాటు విశాఖను విశ్వనగరం తీర్చిదిద్దడమే లక్ష్యంగా చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. అస్థిత్వాన్ని కోల్పోయిన వైసిపి, రాష్ట్రాభివృద్ధిని అడ్డుకోవడమే లక్ష్యంగా విషప్రచారం చేస్తోందని, దాన్ని తిప్పికొట్టాలని పార్టీ కేడర్‌కు పిలుపునిచ్చారు..కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి ప్రసాదుల శ్రీనివాస్, కార్పొరేటర్లు బొండా జగన్, గంధం శ్రీనివాస్, ముల్లి ముత్యాలనాయుడు, పల్లా శ్రీనివాస్, నరసింహ పాత్రుడు, రాజాన రామారావు పాల్గొన్నారు.

టిడిపి వార్డు అధ్యక్షుల ప్రమాణస్వీకారం

ప్రజాశక్తి -మధురవాడ : జివిఎంసి 5, 6, 7, 8 వార్డుల టిడిపి అధ్యక్షులతో గురువారం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సింహాచలంలో ప్రమాణస్వీకారం చేయించారు. ఐదోవార్డు అధ్యక్షులుగా నాగోతి సత్యనారాయణ (జపాన్), ఆరోవార్డుకు గరే గురునాథం, 7 వ వార్డు అధ్యక్షులు కానూరి అచ్యుతరావు, 8వ వార్డుకు చెట్టిపల్లి సన్యాసిరావులను పార్టీ నియమించిది. ఈ సందర్భంగా నూతన ఆధ్యక్షులు మాట్లాడుతూ తమపై నమ్మకంతో పదవినిచ్చిన సిఎం చంద్రబాబు, ఐటి మంత్రి లోకేష్, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తామన్నారు.

శారీరక నొప్పులను నిర్లక్ష్యం చేయొద్దు

మెడికవర్ ఆసుపత్రి సీనియర్ పెయిన్ ఫిజీషియన్ డాక్టర్ ప్రవీణ్

ప్రజాశక్తి - ఆరిలోవ : నొప్పి అనేది కేవలం శారీరక అసౌకర్యం మాత్రమే కాదని, అది మనసును, జీవనశైలిని పూర్తిగా ప్రభావితం చేసే సమస్యగా శరీరం పంపే సంకేతమని మెడికవర్ ఆసుపత్రి సీనియర్ పెయిన్ ఫిజీషియన్ డాక్డర్ కెవిడి.ప్రవీణ్ అన్నారు. దీర్ఘకాలిక నొప్పితో రోజువారీ పనులు, నిద్ర, కుటుంబ జీవితం ఇలా పలుసమస్యలతో అనేక మంది బాధపడుతున్నారన్నారు . శారీరక నొప్పిని సమర్ధవంతంగా అదుపుచేసే ఆధునికచికిత్సా పద్ధతులు నగరంలోని మెడికవర్ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్నాయని వివరించారు. గురువారం ఆరిలోవ మెడికవర్ కేన్సర్ ఆసుపత్రిలో మీడియాతో మాట్లాడుతూ నొప్పి అనేది శరీరం పంపే హెచ్చరిక సంకేతమని, దాన్ని పట్టించుకోకపోతే అది దీర్ఘకాలిక సమస్యగా మారుతుందన్నారు. నొప్పిని నిర్లక్ష్యం చేయకుండాసరైన వైద్య నిపుణుడిని సంప్రదిస్తే మళ్లీ సాధారణ జీవితాన్ని సులభంగానే పొందవచ్చని ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామన్నారు. పెయిన్ ఫిజీషియన్లు కేవలం మందులు మాత్రమే కాకుండా, నొప్పి మూలకారణాన్ని గుర్తించి, దానిని శాశ్వతంగా తగ్గించే ఆధునిక చికిత్సలు అందిస్తారన్నారు. నడుం నొప్పి, ఆర్థరైటిస్, డయాబెటిక్ న్యూరోపతి, కేన్సర్ అనంతర నొప్పులు తదితర సమస్యలకు మెడికవర్‌లో ప్రత్యేక చికిత్సలు అందుబాటులో ఉన్నాయన్నారు. మెడికవర్ ఆసుపత్రిలో రేడియో ఫ్రీక్వెన్సీ అబ్లేషన్, నర్వ్ బ్లాక్స్, ఎపిడ్యూరల్ ఇంజెక్షన్లు, టెండన్ బోటాక్స్ ఇంజెక్షన్లు తదితర ఆధునిక పద్ధతుల ద్వారా నొప్పిని 80 శాతం వరకు నియంత్రించవచ్చన్నారు. మూడు నెలలకంటే ఎక్కువ కాలం నొప్పి కొనసాగితే లేదా రోజువారీ పనుల్లో ఆటంకం కలిగిస్తే, వెంటనే పెయిన్ స్పెషలిస్ట్‌ను సంప్రదించాలన్నారు. మీడియా సమావేశంలో మెడికవర్ సెంటర్ హెడ్ డాక్టర్ కిరణ్‌కుమార్, డాక్టర్ కిషోర్, డాక్టర్ సృజన, డాక్టర్ రోజాలిన్, డాక్టర్ ఇంగే పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ ప్రవీణ్

సందడిగా ఆరెంజ్ డే

ప్రజాశక్తి-ఆనందపురం: మండలంలో గొట్టిపల్లి గ్రామంలోని న్యూలైఫ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో ఆరెంజ్‌డే సెలబ్రేషన్స్‌ఉత్సాహంగా నిర్వహించారు. ఎల్‌కెజి, యుకెజి చిన్నారుల ముద్దుముద్దు ఉపన్యాసాలు, చిలిపి మాటలతో సందడిచేసి, అందరినీ ఆకట్టుకున్నారు. విద్యార్థులు వేసిన నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. తల్లిదండ్రులు పాల్గొని, చిన్నారుల ప్రదర్శనలను తిలకించి తన్మయులైపోయారు. పాఠశాల అధినేత, కరస్పాండెంట్ జయశ్యామ్, ప్రిన్సిపాల్ కె.రమేష్ టీచర్లు లక్ష్మీ, సరోజ, పద్మ, రేఖ, సునీత, కిరణ్ పాల్గొన్నారు.

ఆరెంజ్‌డే వేడుకల్లో నృత్యాలు చేస్తున్న చిన్నారులు

అక్షయపాత్ర వంటశాల సందర్శనలో జాగృతి యాత్రికులు

ప్రజాశక్తి- ఆనందపురం : యువ పారిశ్రామికవేత్తల తయారీ లక్ష్యంగా దేశవ్యాప్త జాగృతి యాత్ర నిర్వహిస్తున్న వివిధ రాష్ట్రాలకు చెంది 580 మంది యువత బృందం గురువారం గంభీరంలోని అక్షయపాత్ర ఫౌండేషన్ వంటశాలను సందర్శించారు. ఫౌండేషన్ నిర్వహణ, ఆధునిక యంత్ర పరికరాలతో ఒకేసారి వేలమందికి వంట చేసే సాంకేతికతను పరిశీలించారు. గంభీరంలోని వంటశాల ద్వారా ప్రతిరోజూ 25 వేల విద్యార్థులకు భోజనం సరఫరాపై ఆరా తీసి, భోజన నాణ్యతను ప్రశంసించారు ఈనెల 8న 18 బోగీలతో కూడిన ప్రత్యేక రైలులో ప్రారంభమైన జాగృతియాత్ర, దేశంలోని 12 ప్రధాన నగరాలను సందర్శిస్తోంది. అక్షయపాత్ర ఫౌండేషన్ అధ్యక్షులు సత్యగౌరచంద్ర దాస్ విశాఖ జోన్ అధ్యక్షుడు డాక్టర్ నిష్కించిన భక్తదాస్, ఆపరేషన్సన హెడ్ యు. విశ్వాస్, విశాఖ జోన్ జిఎం అంబరీషదాస్, జాగృతి యాత్ర సిఇఒ అశుతోష్‌కుమార్, కోఆర్డినేటర్ నిమిష పాల్గొన్నారు.

అవంతి విద్యార్థులకు బిజినెస్ క్లబ్ కార్యాచరణ

ప్రజాశక్తి-తగరపువలస : స్థానిక అవంతి కళాశాల ఎంబిఎ విద్యార్థులకు బిజినెస్ కార్యాచరణలో భాగంగా గురువారం కార్పొరేట్ సిమిలోషన్ ఎక్సర్సైజెస్‌తో పాటు జిడిఎస్‌పై పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో 80 మంది విద్యార్థులు పది బృందాలుగా పాల్గొనగా, హర్ష టీం విజేతగా నిలిచింది. విజేతలను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మురళీకృష్ణ, డైరెక్టర్ డాక్టర్ ఎ. చంద్రశేఖర్, డాక్టర్ యు.రాము అధ్యాపకులు అభినందించారు.

నేరాలు ఘోరాలు

అదృశ్యమైన టైలర్ మృతి

ప్రజాశక్తి -భీమునిపట్నం : జివిఎంసి మూడో వార్డు నల్లి వీధికి చెందిన టైలర్ కొయ్యరాజు మోహనరావు (65) మృతి చెందాడు. ఈ నెల 10న ఉదయం 6 గంటలకు ఇంటి నుంచి బయటకు వెళ్లిన మోహనరావు తిరిగి రాకపోవడంతో అతని భార్య లలిత పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న క్రమంలో జివిఎంసి నాలుగోవార్డు తిమ్మాపురం వద్ద గురువారం మోహనరావు మృతదేహం లభ్యమైంది. దీన్ని కుటుంబసభ్యులు నిర్ధారించారు. కాగా టైలర్ మోహనరావుకు లలితకు వివాహమై 37 ఏళ్లుకాగా వారికి 34 ఏళ్ల కుమార్తె, 30 ఏళ్ల కుమారుడు ఉన్నారు. రోడ్డు ప్రమాదంలో కుమార్తె గాయపడినప్పటి నుంచి మోహనరావు మానసికంగా ఇబ్బందులు పడుతున్నాడు. ఈ క్రమంలోనే ఇంటినుంచి బయటకు వెళ్లిన మోహనరావు మృత్యువాత పడ్డాడు. మృతదేహాన్ని భీమిలి ప్రభుత్వాసుపత్రికి పోస్టు మార్టానికి తరలించిన పోలీసులు, కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బీచ్‌లో గుర్తు తెలియని మృతదేహం

ప్రజాశక్తి - ఆరిలోవ : ఆరిలోవ స్టేషన్ పరిధి జోడుగుళ్లపాలెం బీచ్‌లో గురువారం ఉదయం గుర్తు తెలియని వ్యక్తి మృతదేహంకొట్టుకొచ్చింది. 35-40 ఏళ్ల వయస్సున్న మృతుని రెండు చేతుల మీద పచ్చబొట్లు ఉన్నాయన్నారు. వివరాలు తెలిస్తే ఆరిలోవ పోలీసులకు తెలియజేయాలని సీఐ మల్లేశ్వరరావు కోరారు. మృతదేహాన్ని మార్చురీలో భద్రపరిచారు.

అప్పన్న సన్నిధికి ప్రముఖుల తాకిడి

ప్రజాశక్తి- వేపగుంట : విశాఖలో భాగస్వామ్య సదస్సు నేపథ్యంలో ఆధ్యాత్మిక, పర్యాట కేంద్రంగా ప్రసిద్ధి చెందిన సింహాద్రి అప్పన్న సన్నిధికి జాతీయ, అంతర్జాతీయ ప్రముఖుల తాకిడి పెరిగింది. మెక్సికోలోని అగ్వాస్కాలియంటెస్ రాష్ట్ర ఆర్థికమంత్రి హెచ్‌ఇ. ఎసావు గార్జా తన బృందంతో సాంప్రదాయ దుస్తుల్లో సింహాద్రి అప్పన్నను దర్శించుకున్నారు. ఆలయ ఆధ్యాత్మిక వాతావరణాన్ని ఆస్వాదించి తన్మయత్వం వ్యక్తం చేశారు. 'ఇండస్ట్రీ 5.0: రెస్కిల్లింగ్ ఫర్ ఏన్ ఆటోమేటెడ్ వరల్డ్' అంశంతో ప్రపంచ ప్రసిద్ధి చెందిన స్పైసీ రాకెట్ సంస్థ సిఇఒ, అంతర్జాతీయ వక్త ఎవ్గే కోనెవ్ అప్పన్నను దర్శించుకున్నారు. ఎపిఐఐసి ఛైర్మన్,ఉండి మాజీ ఎమ్మెల్యే మంతెన రామరాజు కుటుంబ సమేతంగా స్వామిని దర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి దేవస్థానం ఇఒ సింగం రాధ, పర్యవేక్షణాధికారి కె. వెంకటేశ్వరరావు, పిఆర్ఒ నాయుడు ఆలయ మర్యాదలతో ఆహ్వానించారు. కప్పస్తంభం ఆలింగనం, బేడామండల ప్రదక్షిణ, అంతరాలయంలో స్వామికి ప్రత్యేకపూజలు అనంతరం స్వామి శేషవస్త్రం, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ రెవెన్యూ విభాగం ఏఆర్ఒ మణికంఠ ఉన్నారు.

క్షతగాత్రునికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-తగరపువలస : ఇటీవల ప్రమాదంలో గాయపడిన అడ్డగర్ల చిట్టిబాబుకు స్థానిక చిట్టివలస తెలగ సేవా సంఘం రూ.15వేల ఆర్థికసాయం అందించి ఆదుకుంది. తెలగ సామాజికవర్గంలో ఎవరైనా ఆపదలో ఉంటే, సమాచారం తెలిసిన వెంటనే సంఘ పెద్దగా రంగురి సీతారామదొర వెంటనే స్పందించి ఆదుకోవడం గతపదేళ్లుగా కొనసాగుతోంది. ఈ మేరకు బాధితుని ఇంటికి వెళ్లి పరామర్శించి, ఆర్థికసాయమందించారు. సంఘపరంగా అండగా ఉంటామని భరోసానిచ్చారు. కార్యక్రమంలో రంగురి గిరిసింగ్, మేకల.శ్రీను, ఎం.రమేష్ పాల్గొన్నారు

దత్తతపై అవగాహన

ప్రజాశక్తి-ఆనందపురం : జాతీయ దత్తత మాసోత్సవాల సందర్భంగా ఆనందపురం మహిళా సమాఖ్య కార్యాలయంలో 90 మంది స్వయం సహాయక సంఘాల సభ్యులకు దత్తతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రొటెక్షన్ ఆఫీసర్ బి.మమత పాల్గొని, దత్తత ప్రక్రియ, మిషన్ వాత్సల్య పథకంపై వివరించారు. అప్ హోల్డ్ ఎన్‌జిఒ జిల్లా కోఆర్డినేటర్ జి. డేవిడ్ రాజు బాలల హక్కులు, పోక్సో చట్టం, పిల్లలకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై వివరించారు. కార్యక్రమంలో ఎపిఎం ఎస్తేర్ రాణి, సూపర్వైజర్ జి. శిరీష, అంగన్వాడి వర్కర్ ఎం.సుగుణ పాల్గొన్నారు.

మహిళలకు వివిధ పోటీలు

ప్రజాశక్తి-ఆనందపురం : మండలంలోని గుడిలోవ ఎక్యూజె కాలేజీ, ఎన్ఎస్ఎస్ విభాగం దత్తత గ్రామమైన పాలవలసలో గురువారం మహిళా సాధికారత కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలకు ఆహ్లాదకరమైన వినోదాత్మక పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

మయోపియా కంటి వ్యాధిపై అవగాహన

విజేతలకు బహుమతులు ఇస్తున్న వైద్యులు

మాట్లాడుతున్న డాక్టర్ పారిక్ సమీర్ బాయ్

ప్రజాశక్తి - ఆరిలోవ : పిల్లల్లో ఎక్కువగా వచ్చే మయోపియా కంటి వ్యాధి పట్ల తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు అవగాహన అవసరమని ఎల్వి ప్రసాద్ నేత్ర విజ్ఞాన సంస్థ పీడియాట్రిక్ ఆప్తమాలజిస్ట్ డాక్టర్ ఆదితి పారిక్ సమీర్‌భాయ్ అన్నారు పిల్లల నేత్ర సంరక్షణ వారోత్సవాల ముగింపు సందర్భంగా గురువారం ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రిలో హ్రస్వదృష్టి రోగులకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ముందుగా బీచ్ రోడ్డులో కాళీమాత గుడి నుంచి వైఎంసిఎ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అంధత్వ నివారణాసంస్థ పర్యవేక్షణాధికారి డాక్టర్ బి మీనాక్షి మాట్లాడుతూ పిల్లలు మయోపియాతో బాధపడుతుంటే వెంటనే తగు చికిత్స ద్వారా మంచి ఫలితాలను పొందొచ్చన్నారు. పిల్లలను ఆరుబయట సూక్ష్మరశ్మి సోకే విధంగా ఆడుకోనివ్వడం ద్వారా మయోపియో వ్యాధి రాకుండా పిల్లలను కాపాడుకోవచ్చని సూచించారు. వారోత్సవాల ముగింపు సందర్భంగా వివిధ పోటీల్లో ప్రతిభ చూపిన పిల్లలకు బహుమతులు అందజేశారు.

ఆక్వా స్పోర్ట్స్‌లో ప్రీతి ప్రతిభ

ప్రీతిని అభినందిస్తున్న కాలేజీ కార్యదర్శి మధుకుమార్

ప్రజాశక్తి- సీతమ్మధార. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో అండర్-19 ఆక్వాస్పోర్ట్స్, స్విమ్మింగ్ పోటీలలో డాక్టర్ లంకపల్లి బుల్లయ్య జూనియర్ కళాశాల బైపిసి ఫస్టియర్ విద్యార్థిని బి.ప్రీతి సత్తాచాటింది. జివిఎంసి ఆక్వా స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఈ నెల 8 -10 తేదీలలో నిర్వహించిన పోటీల్లో 50 మీటర్ల బ్యాక్ స్ట్రోక్‌లో బంగారు పతకాన్ని, 100 మీటర్ల బ్యాక్ స్ట్రోక్ లో బంగారు పతకాన్ని, 200 మీటర్ల బ్యాక్ స్ట్రోక్‌లో రజత పతకాన్ని సాధించిన ప్రీతి, ఢిల్లీలో జరగబోయే జాతీయస్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ సందర్భంగా ప్రీతిని కళాశాల కార్యదర్శి డాక్టర్ జి. మధుకుమార్ అభినందించారు. జాతీయపోటీల్లో రాణించి, పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కే.సోమేశ్వర్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ మేజర్ టి. బ్రహ్మానందరెడ్డి, వ్యాయామ విభాగాధిపతి డాక్టర్ వై. శ్రీనివాసరావు, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ బిఆర్ఎస్ లక్ష్మణరెడ్డి పాల్గొన్నారు.

ప్రత్యేక రెవెన్యూ మండలంగా అగనంపూడిని ప్రకటించాలి

ప్రజాశక్తి -గాజువాక : పరిసరగ్రామాలను కలుపుకొని అగనంపూడిని ప్రత్యేక రెవెన్యూ మండలంగా ప్రకటించాలని స్థానిక టిడిపి నేతలు కోరారు. గురువారం ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. విశాఖ స్టీల్‌సిటీ ఆర్‌టిసి డిపోను యథావిధిగా కొనసాగించాలని కోరారు. అగనంపూడి కాలేజీ, జిల్లా పరిషత్ హైస్కూల్‌కు, బ్యాంకులు, ఏరియా ఆసుపత్రికి ఇతరత్రా అవసరాలకు టిడ్కో, రాజీవ్ గృహకల్ప, మంగళపాలెం గృహ నివాసితులు వచ్చేందుకు వీలుగా తలారవానిపాలెం రైల్వే బ్రిడ్జి అండర్ గ్రౌండ్ రోడ్డు విస్తరణ చేయాలని కోరారు. అగనంపూడిలో రైతు బజార్ ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో బలిరెడ్డి సత్యనారాయణ, కార్పొరేటర్ ఎల్లప్ప వరలక్ష్మి, దశేంద్ర ఉన్నారు

ఉమ్మడి విశాఖలో విజ్ఞాన వీచికలు

- వివిఎస్.కృష్ణా లైబ్రరీకి దేశవ్యాప్త గుర్తింపు
- విశిష్టమైన పౌర గ్రంథాలయం
- ప్రసిద్ధి చెందిన గౌరీ పరమేశ్వరుల చదువుల కేంద్రం
- నేటి నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

'వాయువు ఎల్లవారికి ఎలా స్వేచ్ఛగా లభిస్తూ ఉన్నదో జ్ఞానం అలా స్వాధీనం కావాలి. ఉదకం ఎల్లవారికి ఎలా సేవ్యమై ఉందో జ్ఞానం అలా స్వీయమై ఉండాలి ! సూర్యచంద్రుల కాంతి ఎలా ఎల్లవారికి సౌఖ్యప్రదంగా ఉందో జ్ఞానం అలా సౌఖ్యప్రదంగా ఉండాలి !' అని కళా ప్రపూర్ణ చిలకమర్తి లక్ష్మీనరసింహ గ్రంథాలయ వేదాన్ని చెప్పారు.

ఈ లక్ష్య సిద్ధితోనే ఆంధ్రప్రదేశ్‌లో గ్రంథాలయ ఉద్యమం, ఉమ్మడి విశాఖలో ప్రసిద్ధి పోరాటాలు జరిగాయి. ఫలితంగా ఎన్నో విజ్ఞాన వీచికలకు విశాఖ మహానగరం ఆలవాలమైంది. విశిష్ట గ్రంథాలయాలకు రాష్ట్రంలోనే చిరునామాగా మారింది. నేటి నుంచి గ్రంథాలయ వారోత్సవాలునేపథ్యంలో వాటిలో కొన్నింటి గురించి తెలుసుకుందాం...

విశాఖ ద్వారకానగర్‌లోని పౌర గ్రంథాలయం

(ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్) సమాజాన్ని నాగరికతవైపు, శాస్త్ర సాంకేతికతవైపు నడిపించడంలో పుస్తకాల పాత్ర కీలకం. ఎన్నో చారిత్రక సాక్ష్యాలను భావితరాలకు అందిస్తున్న ఘనత ప్రాచీన గ్రంథాలయాలది. మనిషి గ్రహించిన విషయాలను భావితరాలకు అందించాలనే ఆలోచనతో పుట్టినదే పుస్తక రచన. దాన్ని ఆధారం చేసుకొని మానవుడు సాధించిన విజయాలెన్నో. అలాంటి అమూల్య పుస్తక సంపదకు నిలయం ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని వివిఎస్.కృష్ణ కేంద్రీయ గ్రంథాలయం. దేశంలోనే చారిత్రాత్మకమైనదిగా దీనికి గుర్తింపు ఉంది. విద్యార్థులకు అన్ని అకడమిక్, పోటీ పరీక్షలకు ప్రధానంగా ఉపయోగపడుతోంది. నాక్ పర్యటనలో ఉత్తమంగా నిలిచింది. లైబ్రరీని పూర్తిగా ఆధునికీకరించి కంప్యూటరీకరించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఐదు లక్షల పైచిలుకు పుస్తకాలు, 90 లక్షల పైచిలుకు జర్నల్స్‌ను అందుబాటులోకి తెచ్చారు.

నిరుద్యోగులకు వరం గౌరీ గ్రంథాలయం

అనకాపల్లి పట్టణంలో గౌరీ గ్రంథాలయం నిరుద్యోగులకు వరంలా మారింది. సమాజ అవసరాలను గుర్తించి 1943లోనే దీన్ని ఏర్పాటు చేశారు. నాటి నుంచి గ్రంథాలయ వ్యవస్థాపకుల స్ఫూర్తి,

అనకాపల్లి గౌరీ గ్రంథాలయం

ఆశయాలకు అనుగుణంగా ప్రగతిపథంలో నడిపిస్తున్నారు.

ప్రస్తుతం నిరుద్యోగులకు మార్గదర్శిగా మారింది. ఉద్యోగ సాధనకు కేంద్రంగా పని చేస్తోంది. పాఠకుల మనోగతం, అభిరుచులుగా అనుగుణంగా మునుపెన్నడూ నిర్వహించని వినూత్న సేవా అభివద్ధి కార్యక్రమాలకు ప్రస్తుత కార్యవర్గం శ్రీకారం చుట్టింది. ఇప్పటికే ప్రజా ప్రయోజన అంశాలపై నిర్వహించిన అవగాహన సదస్సులు, విద్యార్థుల, మహిళల అభ్యున్నతి కోసం జరిగిన శిక్షణా తరగతులు, ఆరోగ్య వైద్య శిబిరాలతో గ్రంథాలయానికి మరింత వన్నె తీసుకు వచ్చారు.

పేరెన్నికగన్న పౌర గ్రంథాలయం

విశాఖ నగరంలోని ద్వారకానగర్‌లో ఉన్న పౌర గ్రంథాలయం కూడా పేరెన్నికగన్నదే. ఇక్కడ లక్షలాది పుస్తకాలు కొలువుదీరాయి. విద్యార్థులు, పరిశోధకుల కోసం ప్రత్యేక పుస్తకాలు ఇక్కడ దొరుకుతాయి. మెంబర్ షిప్ ఫీజును చెల్లించిన వారు ఇంటికి పుస్తకాలను పట్టుకెళ్లి చదవొచ్చు. దాతలు ఈ గ్రంథాలయ అభివృద్ధికి ఇతోధికంగా సహకరిస్తూ వస్తున్నారు.

బ్రాండ్ ఇమేజ్‌తో పెట్టుబడుల వెల్లువ

- గూగుల్, సిఐఐ సమ్మిట్ ఆహ్వాన సైకత శిల్పాన్ని సందర్శించిన ఎమ్మెల్యే గంటా

రుషికొండబీచ్‌లో తయారుచేసిన సైకత శిల్పం

ప్రజాశక్తి-మధురవాడ : ముఖ్యమంత్రి చంద్రబాబు బ్రాండ్ ఇమేజ్‌తో రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువలా వస్తున్నాయని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. రుషికొండ బీచ్‌లో సిఐఐ సమ్మిట్, గూగుల్ డేటా సెంటర్‌లను స్వాగతిస్తూ రూపొందించిన సైకత శిల్పాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గంటా మాట్లాడుతూ, వైసిపి ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలోని పరిశ్రమలను జగన్మోహన్‌రెడ్డి తరిమేశారని విమర్శించారు. అయినా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చంద్రబాబుపై నమ్మకంతో అనేక అంతర్జాతీయ సంస్థలు రూ.లక్షల కోట్ల పెట్టుబడులతో ముందుకు రావడం శుభసూచకమన్నానేజ భాగస్వామ్య సదస్సులో రూ. 10 లక్షల కోట్ల పారిశ్రామిక ఒప్పందాలు జరగనున్నాయన్నారు.. విశాఖకు వచ్చే పరిశ్రమల్లో అత్యధిక శాతం భీమిలి నియోజకవర్గంలోనే ఏర్పాటు కావడంపై స్థానిక ఎమ్మెల్యేగా ఆనందాన్ని వ్యక్తం చేశారు. సైకత శిల్పం రూపకర్త శిల్పి అప్పలనరసింహాన్ని గంటా అభినందించారు. కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి సభ్యుడు పంచకర్ల సందీప్, ఎఐటిడిసి ఆర్‌డి కల్యాణి, జిల్లా టూరిజం అధికారి మాధవి, కార్పొరేటర్ లొడగల అప్పారావు, గాడు చిన్ని కుమారి లక్ష్మీ, మొల్లి లక్ష్మణరావు, పిల్లా వెంకట్రావు, నాగోతి సత్యనారాయణ, కె. అచ్యుతరావు, శాఖారి శ్రీనివాస్, దొరబాబు, రాంబాబు పాల్గొన్నారు.

ప్రైవేటు స్కూళ్లను సందర్శించిన అప్సా

ప్రజాశక్తి -మాధవధార : మాధవధారలోని మురళి మాధవ విద్యాలయాన్ని గురువారం ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ (అప్సా) రాష్ట్రస్థాయి నాయకుల బృందం సందర్శించింది. 'హలో మిత్రమా స్కూల్ టు స్కూల్ ప్రోగ్రాం'లో భాగంగా నగరంలోని పలుస్కూళ్లను క్షేత్రస్థాయిలో సందర్శించారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ సనపల మురళీధర్, ప్రిన్సిపల్ సత్యవతిలను సత్కరించారు. కార్యక్రమంలో అప్సా చైర్ పర్సన్ సుందర రామయ్య, రాష్ట్ర అధ్యక్షులు సుబ్రహ్మణ్యరాజు, జిల్లా అధ్యక్షులు కె.రామకృష్ణ, జిల్లా కార్యదర్శి డివి. శ్రీనివాసరావు, కోశాధికారి వాసు, సెక్రెటరీ గోవింద్ పాల్గొన్నారు.

మురళీధర్‌ను సన్మానిస్తున్న అసోసియేషన్ సభ్యులు

గ్రంథాలయానికి రేకుల షెడ్ వితరణ

పాఠకుల ఆవాసాన్ని ప్రారంభిస్తున్న దాత సురేష్

ప్రజాశక్తి- పెందుర్తి : స్థానిక శాఖా గ్రంథాలయ ప్రాంగణంలో పాఠకుల ప్రయోజనార్థం నిర్మించిన రేకుల షెడ్‌ను దాత దాడి సురేష్‌బాబు గురువారం ప్రారంభించారు. గ్రంథాలయానికి వచ్చే పాఠకులు వస్తువులు భద్రపరుచుకునేందుకు, ఇతరత్రా సౌకర్యం లేని పరిస్థితుల్లో లైబ్రరీ అభివృద్ధి కమిటీ అభ్యర్థన మేరకు దాత దాడి సురేష్‌బాబు తన తాత జ్ఞాపకార్థం స్వచ్ఛందంగా ముందుకొచ్చి ఈ షెడ్‌ను నిర్మించారు. గ్రంథాలయాన్ని పాఠక ప్రయోజనకరంగా తీర్చిదిద్దుతున్న లైబ్రేరియన్ బి.చంద్రకళ సేవలను అభినందించారు.కార్యక్రమంలో గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు పతకంశెట్టి భూలోక, కార్యదర్శి అడారి రామకృష్ణ, ఉపాధ్యక్షుడు పెంటకోట గణేష్, నీటిసంఘం అధ్యక్షుడు శరగడం నర్సింహమూర్తి, విశ్రాంత ఉపాధ్యాయులు దాసరి సత్యం, ధనుంజయరావు పాల్గొన్నారు.

సాగరదుర్గమ్మ ఆలయ వార్షికోత్సవం

ప్రజాశక్తి-పద్మనాభం. మండలంలోని మద్ది గ్రామంలో సాగరదుర్గమ్మ ఆలయ ప్రథమ వార్షికోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు ఆలయ వ్యవస్థాపకులు బి.సత్యనారాయణ వార్షికోత్సవ ప్రారంభోత్సవాన్ని నిర్వహించగా, ఎంపిపి కె.రాంబాబు ఆధ్వర్యంలో గ్రామపెద్దల సహకారంతో మిగతా వేడుక నిర్వహించారు. ఐదువేల మందికి అన్నసమారాధన నిర్వహించారు.

రమణారావు ఆశయ సాధనకు కృషి

వర్ధంతి సభలో సిపిఎం నేతలు లోకనాథం, గంగారావు

ప్రజాశక్తి-అనకాపల్లి : సాహితీ స్రవంతి, వార్వా నాయకులు కామ్రేడ్ ఎవి.రమణారావు ఆయన సాధనకు కృషి చేయాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కె.లోకనాథం పిలుపునిచ్చారు. కామ్రేడ్ ఎవి.రమణారావు 5వ వర్ధంతి సభ సిపిఎం జిల్లా కార్యాలయంలో గురువారం కాళ్ల తేలయ్య బాబు అధ్యక్షన జరిగింది. ముందుగా రమణారావు చిత్రపటానికి లోకనాథం, సిపిఎం జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం లోకనాథం మాట్లాడుతూ కామ్రేడ్ రమణారావు పీర్లెస్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకునిగా, సిఐటియు నాయకునిగా అనేక పోరాటాలు నిర్వహించారన తెలిపారు. పీర్లెస్ కంపెనీ విఆర్ఎస్ ప్రకటిస్తే కార్మికులకు అండగా నిలిచి వారికి న్యాయంగా రావల్సిన బెనిఫిట్స్‌ను ఇప్పించడంలో ఎనలేని కృషి చేశారని గుర్తు చేశారు. ఉమ్మడి విశాఖ జిల్లా మద్దిలపాలెం సిపిఎం జోన్ నాయకులుగా బడుగు బహీనవర్గాల అభ్యున్నత కోసం నికరంగా పని చేశారన్నారు. అపార్టుమెంట్ వాసులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు పరిష్కారం కోసం వార్వా సంఘాన్ని ఏర్పాటు చేసి అన్ని ప్రాంతాల్లో విస్తరించడానికి కృషి చేశారని తెలిపారు. నీతి, నిజాయితీకి, నిబద్ధతకు మారుపేరుగా నిలిచారని కొనియాడారు. అటువంటి రమణారావు లేని లోటు పూడ్చలేనిదన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, గంటా శ్రీరామ్, గనిశెట్టి సత్యన్నారాయణ, ఆర్.శంకరరావు, జిల్లా కమిటీ సభ్యులు వివి.శ్రీనివాసరావు, జి.వరలక్ష్మి, డిడి.వరలక్ష్మి, ఆర్.రాము, ఎం.సత్తిబాబు, బి.ఉమామహేశ్వరరావు, సీనియర్ నాయకులు జి.నాయనబాబు, కర్రి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఎవి రమణారావుకు నివాళులర్పిస్తున్న సిపిఎం విశాఖ నాయకులు

కార్మికవర్గ ఆదర్శమూర్తి ఎవి.రమణారావు

ఎంవిపి.కాలనీ (విశాఖ) : పీర్‌లెస్‌లో ఉద్యోగం చేసుకుంటూ మొత్తం కార్మిక వర్గానికే నాయకత్వం వహించిన ఆదర్శమూర్తి ఎవి.రమణారావు అని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డాక్టర్ బి.గంగారావు కొనియాడారు. రమణారావు ఐదో వర్ధంతి కార్యక్రమం గురువారం మద్దిలపాలెంలోని సీతారాం ఏచూరి భవనంలో సిపిఎం మద్దిలపాలెం జోన్ కార్యదర్శి వి.కృష్ణారావు అధ్యక్షతన జరిగింది. ముందుగా రమణారావు చిత్రపటానికి గంగారావు, సీనియర్ నాయకులు చలపతి పూలమాల వేసి నివాళిలర్పించారు. ఈ సందర్భంగా గంగారావు మాట్లాడుతూ విశాఖ పీర్‌లెస్‌లో సాధారణ ఉద్యోగి అయినప్పటికీ వాళ్ల యూనియన్‌కి జాతీయ కార్యదర్శిగా రమణారావు బాధ్యతలు నిర్వర్తించారన్నారు. విశాఖలో మధ్య తరగతి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం వార్వాను స్థాపించి అపార్టుమెంట్ సంఘాలను ఐక్యపర్చడంలో కీలక పాత్ర పోషించారన్నారు. సాహితివేత్త కాకపోయినా సాహితీవేత్తలను ఒకే వేదికపైకి తెచ్చారన్నారు. ఆయన ఆశయ సాధన కోసం పోరాటం చేయడమే సరైన నివాళి అని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్‌కెఎస్‌వి.కుమార్, పి.మణి, జిల్లా కమిటీ సభ్యులు వి.నరేంద్ర కుమార్, డి.అప్పలరాజు, రమణారావు పెద్ద కుమారుడు సంపత్, జోన్ నాయకులు పి.శంకరరావు, నాయుడు, అనపర్తి అప్పారావు, పీతల అప్పారావు, గౌరి, కుమార్ మంగళం, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఐద్వా జిల్లా అధ్యక్షులు మాణిక్యం

చిన్నారిపై అనుచిత ప్రవర్తన పట్ల ఐద్వా నిరసన

సంస్కృతి గ్లోబల్ స్కూల్ చైర్మన్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్

ప్రజాశక్తి-పరవాడ : మండలంలోని పెంటసీమ బోనంగి గ్రామంలోని సంస్కృతి గ్లోబల్ స్కూల్ చైర్మన్ పి.సూర్యనారాయణరెడ్డి చిన్నారిపై అనుచిత ప్రవర్తనకు పాల్పడ్డారని వచ్చిన ఆరోపణల నేపథ్యంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యాన గురువారం పరవాడలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పి.మాణిక్యం మాట్లాడుతూ చిన్నారులపై లైంగిక వేధింపులు, అనుచిత ప్రవర్తన అనేవి అత్యంత తీవ్రమైన నేరాలని, ఇలాంటి ఘటనలకు పాల్పడుతున్న విద్యాసంస్థల నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోక్సో చట్ట ప్రకారం కేసు నమోదు చేసి, నిష్పక్షపాతంగా దర్యాప్తు జరపాలని కోరారు. నిందితుడిని తక్షణం అరెస్ట్ చేయాలన్నారు. కార్యక్రమంలో ఐద్వా నాయకులు వడ్డాది లక్ష్మి, గొర్లి పద్మ, వడ్డాది బుజ్జి, వడ్డాది లావణ్య, ఎలమంచిలి విజయలక్ష్మి, అల్లం దేవి, గొర్లె శ్రావణి పాల్గొన్నారు.

రాంబిల్లి : చిన్నారిపై లైంగిక ఆరోపణలు ఎదుర్కొంటున్న పరవాడ మండలం పెంటసీమ బోనంగి గ్రామంలో సంస్కృతి గ్లోబల్ స్కూల్ చైర్మన్ పి.సూర్యనారాయణ రెడ్డిపై సమగ్రమైన విచారణ జరిపి కఠినమైన శిక్ష విధించాలని ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి చందక మంగతాయారు డిమాండ్ చేశారు. గురువారం ఆమె స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ గుడి, బడి వంటి చోట్ల ఇలాంటి సంఘటనలు జరగటం చాలా సిగ్గుచేటన్నారు.

ముగిసిన జిల్లా స్థాయి ఆర్చరీ పోటీలు

ప్రజాశక్తి-పరవాడ : ఉమ్మడి విశాఖ జిల్లా ఆర్చరీ సంఘం ఆధ్వర్యంలో పరవాడ సంస్కృతి గ్లోబల్ స్కూల్ ప్రాంగణంలో నిర్వహించిన జిల్లా స్థాయి జూనియర్, సీనియర్ ఆర్చరీ పోటీలు గురువారం ముగిశాయి. ఈ పోటీలలో వివిధ మండలాల నుండి సుమారు 40 మంది బాల, బాలికలు పాల్గొని తమ అద్భుత ప్రతిభను ప్రదర్శించారు. రికర్వ్, కాంపౌండ్, ఇండియన్ రౌండ్ విభాగాలలో విశేష ప్రతిభ కనబర్చిన క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనే అర్హత సాధించారు. ఈ రాష్ట్రస్థాయి పోటీలు త్వరలో కడప జిల్లాలో జరగనున్నాయని జిల్లా ఆర్చరీ సంఘ ప్రధాన కార్యదర్శి కె. నిశాంత్ తెలిపారు. బైరాగి నాయుడు, హర్షవర్ధన్, యశ్వంత్ నాయుడు, గణేష్ మణిరత్నం, సాంబశివ, మోహిత్ సాయి, దేశయ్య, సంతోష్, రాహుల్, ప్రణీత్ కుమార్, ప్రశాంత్ రెడ్డి, హరీష్ చంద్ర, పూర్వ్ రాథోడ్, భాస్కర్, సాయిమనస్వి, మోహిత, హర్షిత, సాహితి రత్న తదితరులు ఉమ్మడి విశాఖ జిల్లా తరుపున రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు.

గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యం

ప్రజాశక్తి-వడ్డాది : బుచ్చయ్యపేట మండలం వడ్డాది పెద్దేరు నదిలో మంగళవారం చేపల వేటకు వెళ్లి గల్లంతైన మొగ్గ నాగ అప్పారావు మృతదేహం గురువారం పెద్దేరులో లభ్యమైంది. స్థానిక ఎస్సై ఏ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గజ ఈతగాళ్లు చేత పెద్దేరు, తాచేరి నదిలో బుధవారం ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టినా ఆచూకీ తెలియలేదు. అయితే వడ్డాది సంత వద్ద పెద్దేరు నదిలో గురువారం మృత దేహం లభ్యమైంది. కుటుంబానికి పెద్ద దిక్కు అయినా మొగ్గ నాగపారావు మృతి చెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నారుగా విలపించారు.

కార్తీక వన మహోత్సవం

ప్రజాశక్తి-యలమంచిలి టౌన్ : మండలంలోని కృష్ణాపురం గ్రామంలో సర్పంచ్ వర్రే గాంధీ ఆధ్వర్యంలో కార్తీక వన మహొత్సవం గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో బదిలీ అయిన గ్రామ సచివాలయం సిబ్బందిని శాలువాతో సత్కరించి మెమొంటోలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపిపి బోదేపు గోవిందా, బొద్దపు ఎర్రయ్య దొర, కొల్లి త్రినాథ్, కో ఆప్షన్ సభ్యుడు సిద్ధ నూకేశ్వరరావు, శివ, స్థానిక వైసీపీ నేతలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బదిలీ అయిన సచివాలయ సిబ్బందిని సత్కరిస్తున్న దృశ్యం

సిఐటియు జాతీయ మహాసభను జయప్రదం చేయండి

మహాసభ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సిఐటియు జిల్లా నాయకులు

ప్రజాశక్తి-అనకాపల్లి : విశాఖపట్నంలో డిసెంబర్ 31 నుంచి 2026 జనవరి 4 వరకు జరుగుతున్న సెంటర్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు) అఖిలభారత 18వ మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వివి శ్రీనివాసరావు, ఆర్ శంకర్రావు పిలుపునిచ్చారు. ఈ మేరకు మహాసభ పోస్టర్‌ను గురువారం అనకాపల్లి సిఐటియు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఐటియు ఏర్పడి 55 ఏళ్ల చరిత్రలో తొలిసారిగా విశాఖపట్నంలో జాతీయ మహాసభలు జరుగుతున్నాయని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ఉద్యోగ, కార్మిక వ్యతిరేక విధానాలపై ఈ మహాసభల్లో పలు తీర్మానాలు చేయడంతో పాటు భవిష్యత్తు పోరాటాలకు రూప కల్పన జరుగుతుందని చెప్పారు. అనకాపల్లి జిల్లాలో ఉండే ఫార్మా, బ్రాండిక్స్ తదితర పారిశ్రామిక కార్మికుల ఉద్యోగ భద్రత, కనీస వేతనాలు, పని గంటల పెంపు వంటి అంశాలపై ఇప్పటికే పలు పోరాటాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. అసంఘటిత రంగ కార్మికులు, స్కీం వర్కర్స్ సమస్యలపై సిఐటియు నిరంతరంగా పోరాడుతుందని పేర్కొన్నారు. ఈ మహాసభలు జయప్రదానికై అందరూ తోడ్పాటు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి గనిశెట్టి సత్యనారాయణ, జిల్లా కార్యదర్శులు ఆర్.రాము, జి.వరలక్ష్మి, ఉపాధ్యక్షులు గంటా శ్రీరామ్, రైతు సంఘం జిల్లా కోశాధికారి జి నాయినబాబు పాల్గొన్నారు.

ఢిల్లీలో ప్రతిభ చాటిన విద్యార్థినులకు అభినందనలు

ప్రజాశక్తి-అనకాపల్లి : జాతీయస్థాయి కార్యక్రమంలో భాగంగా ఢిల్లీలో నిర్వహించిన ప్రతిష్టాత్మక సైన్స్ ఎక్స్పోజర్ టూర్‌కి రాష్ట్రం నుండి ఎంపికైన 52 మంది బృందంతో పాల్గొని అత్యుత్తమ ప్రదర్శనలతో జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకువచ్చిన విద్యార్థినులు కే లికిత, సిహెచ్.రేణుకా దేవిలను జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా అభినందించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గురువారం జరిగిన కార్యక్రమంలో జిల్లాలోని వి.మాడుగుల మండలం కింతలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థిని కే.లికిత, నక్కపల్లి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థిని సిహెచ్.రేణుకా దేవిలకు బహుమతులు, మెమెంటోలు, ధ్రువపత్రాలను అందజేసి అభినందించారు. రష్యన్ స్పేస్ కొలబ్రాషన్‌పై నిర్వహించిన జాతీయ స్థాయి డిబేట్ ఎస్సే రైటింగ్ పోటీల్లో తృతీయ స్థానం సాధించిన కే లికితను ప్రత్యేకంగా అభినందించారు. ఇటీవల కర్నూలులో జీఎస్టీ 2.2 పై జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొన్న నక్కపల్లి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని చైత్రని కూడా అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయ కష్ణన్ మాట్లాడుతూ ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థులు వినూత్నంగా, ఉన్నతంగా ఆలోచించాలన్నారు. అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి గిడ్డి అప్పారావు నాయుడు, ప్రధానోపాధ్యాయులు వి.శ్రీలక్ష్మి, ప్రభాకర్, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న కలెక్టర్ విజయకృష్ణన్, ఎస్పి తుహిన్ సిన్హా

శతశాతం ఉత్తీర్ణత లక్ష్యంగా పని చేయాలి

ప్రజాశక్తి-సబ్బవరం : మండలంలో ఈ ఏడాది 10వ తరగతి వంద శాతం ఉత్తీర్ణత సాధించే లక్ష్యంగా ఉపాధ్యాయులు పనిచేయాలని, రానున్న 45 రోజులలో పక్కా ప్రణాళికతో పదో తరగతి విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయాలని అనకాపల్లి జిల్లా విద్యాశాఖ అధికారి గిడ్డి అప్పారావు నాయుడు అన్నారు. గురువారం మండల పరిషత్ సమావేశ మందిరంలో మెగా పిటిఎం డిసెంబర్ 5న జరుగునున్న ఉపాధ్యాయ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10వ తరగతి శత శాతం ఉత్తీర్ణత లక్ష్యం గా డిసెంబర్ 6 నుండి పక్కా ప్రణాళిక, విద్యార్థుల భద్రత, పాఠశాల పరిసరాల పరిశుభ్రత, బోధనా సామర్థ్యలలో నైతిక విలువలు మొదలగు విషయాలపై ఉపాధ్యాయులకు దిశ నిర్దేశం చేశారు. విద్యార్థుల్లో పాఠ్యాంశాలపై ఆసక్తి పెంచేలా బోధన ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు ఎస్ లక్ష్మణరావు, ఎం జె.రవీంద్రబాబు, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎన్ఆర్ఐ ఆధ్వర్యంలో ఉపాధి శిక్షణ

ప్రజాశక్తి- యలమంచిలి టౌన్ : మున్సిపాలిటీ పరిధి కొక్కిరాపల్లి గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ మజ్జి శివకృష్ణ తమ గ్రామంలోని గ్రామజ్యోతి యువత కార్యక్రమంలో భాగంగా నిరుద్యోగ యువతకు ఆన్‌లైన్ ద్వారా ఎస్ఏపి శిక్షణ అందించి, మంచి ఉద్యోగావకాశాలు కల్పించడానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. డిగ్రీ / ఇంజినీరింగ్ నిరుద్యోగ యువత mskrishna.msk@gmail.com మెయిల్‌కు రేజ్యూమ్ పంపి ఈ చక్కని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

నేడు టిడిపి కార్యాలయంలో ప్రజా దర్బార్

ప్రజాశక్తి - యలమంచిలి : యలమంచిలి మెయిన్‌రోడ్డులోని తెలుగుదేశం కార్యాలయంలో శుక్రవారం ఉదయం కార్యకర్తల సమస్యలు, ప్రజల సమస్యలపై 'ప్రజాదర్బార్' నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ యలమంచిలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ప్రగడ నాగేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గంలోని టిడిపి కుటుంబ సభ్యులంతా హాజరై తమ సమస్యలను రాత పూర్వకంగా ఇవ్వాలని కోరారు.

ధనమ్మ, రమణారావు దంపతులను సత్కరించిన దృశ్యం

ఘనంగా ధనమ్మ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-కశింకోట : కశింకోట మాజీ జెడ్‌పిటిసి సభ్యులు మలసాల ధనమ్మ పుట్టినరోజు వేడుకలు మండలంలోని ఎయస్.పేటలో గురువారం ఘనంగా నిర్వహించారు. వైసిపి అనకాపల్లి నియోజకవర్గం ఇన్‌చార్జ్ మలసాల భరత్ కుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అభిమానులు మధ్య జరుపుకున్నారు. మాలసాల రమణారావు, ధనమ్మ దంపతులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమం ఎంపిపి దంపతులు కలగ లక్ష్మి గున్నయ్య నాయడు, వైస్ ఎంపిపి దంపతులు పెంటకోట జ్యోతి శ్రీను, నమ్మి మీనా గణేష్, పలువురు అభిమానులు జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు.

డిగ్రీ కాలేజీలో నైపుణ్యాభివృద్ధి కోర్సులు

ప్రజాశక్తి-చోడవరం : చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నైపుణ్యాభివృద్ధి కోర్సులు నిర్వహిస్తున్నామని కళాశాల ప్రిన్సిపల్ పి కిరణ్ కుమార్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రధాన మంత్రి కౌసల్య వికాస్ యోజన కింద ఎపి రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యాన శిక్షణ అందిస్తున్నట్లు చెప్పారు. వెబ్ డెవలపర్, సెక్యూరిటీ అనలిస్ట్ కోర్సులకు అర్హత ఉన్న యువతి యువకులు దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. దరఖాస్తుదారులు ఇంటర్, లేదా డిగ్రీ పూర్తి చేసి ఉండాలని, కోర్సుకు 30 సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు చోడవరంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని స్కిల్ హబ్‌ను సంప్రదించాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలకు ఫోన్ 9494791935, 9908799126 సంప్రదించాలన్నారు.

అగ్ని ప్రమాదంలో పూరిల్లు దగ్ధం

ప్రజాశక్తి-సబ్బవరం : మండలంలోని రాయపుర అగ్రహారం గ్రామంలో గురువారం జరిగిన అగ్ని ప్రమాదంలో ఒక పూరిల్లు దగ్ధమైంది. గ్రామానికి చెందిన నంబారి అప్పారావుకు చెందిన పూరింటిలో వంట కోసం పొయ్యి వెలిగించే క్రమంలో మంటలు చెలరేగడంతో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. గ్రామస్తుల సహాయంతో మంటలు అదుపు చేశారు. ఇంటిలోని వస్తు సామగ్రితో పాటు దుస్తులు కాలిబూడిదయ్యాయి. సమాచారం తెలుసుకున్న తహశీల్దార్ బి.చిన్నికృష్ణ గురువారం మధ్యాహ్నం సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఎవరికి ఎటువంటి ప్రాణహాని జరగలేదు. సుమారు రూ.50 వేలు విలువైన ఆస్తి నష్టం జరిగినట్లు గుర్తించామని తహశీల్దారు పేర్కొన్నారు. బాధితురాలికి బియ్యంతో పాటు రేషన్ సరుకులు అందించారు. తహశీల్దారు వెంట వీఆర్వో సమ్మింగి కామరాజు, గ్రామస్తులు ఉన్నారు.

వైసిపి నేత అమర్‌నాథ్ ఇంటి నిర్మాణానికి భూమి పూజ

ప్రజాశక్తి-చోడవరం : మాజీ మంత్రి, వైసిపి చోడవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి గుడివాడ అమర్నాథ్ చోడవరంలో సొంత నివాసం, కార్యాలయం ఏర్పాటు చేసుకునేందుకు నూతన భవనానికి గురువారం భూమి పూజ చేశారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో చోడవరం నియోజకవర్గం నుండి అమర్నాథ్ పోటీ చేయనున్న నేపథ్యంలో పార్టీని బలోపేతం చేసే దిశగా స్థానిక నివాసం ఏర్పాటు చేసుకుంటున్నారు. చోడవరం, గోవాడ మధ్య మెయిన్ రోడ్డు గూనూరు వారి కల్లాల వద్ద స్థలాన్ని కొని నిర్మాణం చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో అమర్నాథ్ తల్లి గుడివాడ నాగమణి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏడువాక సత్యారావు, ఎంపిపి గాడి కాసు, చోడవరం బార్ కౌన్సిల్ అధ్యక్షుడు కాంగ్రేసులు డేవిడ్, వైసిపి నాయకులు పుల్లేటి వెంకటేష్, పల్లా నర్సింగరావు, దేవరపల్లి సత్య, ఒరుగంటి నెహ్రూ, బగ్గు శ్యామల, గూనూరు రాజు, శరగడం సిమ్మి నాయుడు పాల్గొన్నారు.

పూజ నిర్వహిస్తున్న మాజీ మంత్రి అమర్‌నాథ్ దంపతులు

స్థానిక సంస్థల ఎన్నికల్లో సైనికుల్లా పనిచేయాలి

టిడిపి సబ్బవరం, పరవాడ మండలాల అధ్యక్షులను సత్కరిస్తున్న నాయకులు కోరాడ రాజబాబు, గండి బాబ్జి తదితరులు

ప్రజాశక్తి-సబ్బవరం : రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి నేతలు, కార్యకర్తలు విజయానికి సైనికుల్లా పనిచేయాలని ఆ పార్టీ పెందుర్తి నియోజకవర్గ పరిశీలకులు కోరాడ రాజబాబు పిలుపునిచ్చారు. మండలంలోని ఇరువాడ దరి ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో పెందుర్తి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ గండి బాబ్జి ఆధ్వర్యంలో టిడిపి బూత్, గ్రామ, క్లస్టర్, మండల స్థాయి కమిటీల ప్రమాణ స్వీకారం గురువారం జరిగింది. ఇందులో పాల్గొన్న రాజబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు ప్రతి నియోజకవర్గంలో టిడిపి కమిటీలను ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలను అప్పగించినట్లు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు గండి ముత్యాల నాయుడు, నాయకులు గండి దేముడు, కోటని అప్పారావు, బొండా సత్యారావు తదితరులు పాల్గొన్నారు.

పరవాడ : తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులుగా కన్నూరు వెంకటరమణ గురువారం బాధ్యతలు స్వీకరించారు. సబ్బవరం జీఎస్ కళ్యాణమండపంలో టిడిపి పెందుర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గండి బాబ్జి సమక్షంలో ఈ ప్రమాణ స్వీకారం జరిగింది. ఉపాధ్యక్షులుగా సారిపల్లి జోగినాయుడు, ప్రధాన కార్యదర్శిగా జనపాల రాము, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా ఆర్‌సి.అప్పారావు, బండారు సన్యాసినాయుడు, గొర్లె సన్యాసినాయుడు, సెక్రటరీలుగా కూర్పు అప్పారావు, అరిజిల్లి అప్పారావు, పైల చిన అక్కునాయుడు, సోము నాయుడు బాధ్యతలు స్వీకరించారు. తనకు ఈ పదవి ఇచ్చిన గండి బాబ్జికి కన్నూరు వెంకటరమణ ధన్యవాదాలు తెలియజేశారు.

కె.కోటపాడు : వచ్చే రెండు మూడు నెలల్లో జరగనున్న స్థానిక ఎన్నికల్లో తెలుగుదేశం కార్యకర్తలు సత్తా చూపించాలని మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. మండలంలోని మేడిచర్లలో మాడుగుల, చీడికాడ, కె.కోటపాడు మండలాలకు చెందిన మండల స్థాయి కమిటీలు అనుబంధ గ్రామ కమిటీల సభ్యులచే ప్రమాణ స్వీకార కార్యక్రమం గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ పరిశీలకులు ఏసుదాసు, నాయకులు రొంగలి మహేష్, పూడి నారాయణమూర్తి, దాడి ఎరుకునాయుడు, దోకల నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

దేవరాపల్లి : రాష్ట్రంలోని 600 గిరిజన పంచాయితీలను షెడ్యూల్ ఏరియాలో చేర్చడానికి అంత సిద్ధం చేశామని మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. స్థానిక రైవాడ అతిథి గృహం ఆవరణలో గురువారం మండల స్థాయి కమిటీల ప్రమాణ స్వీకారం మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాన్ షెడ్యూల్ ఏరియాలో ఉన్న గ్రామపంచాయతీలన్నీ షెడ్యూల్ ఏరియాలోకి ఏడాదిలో మార్చడం జరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు ఏసుదాస్, నాయకులు పెద్దాడ వెంకటరమణ, దొగ్గ నాయుడు బాబు, పోతల పాత్రు నాయుడు, చిట్టిమిరెడ్డి సూర్యనారాయణ తదితదిరులు పాల్గొన్నారు.

కమిటీల్లో అన్యాయంపై తెలుగు తమ్ముళ్ల ఆగ్రహం

ప్రజాశక్తి-దేవరాపల్లి : మండలంలోని గురువారం నిర్వహించిన తెలుగుదేశం పార్టీ గ్రామ, మండల స్థాయి కమిటీల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉద్రిక్తతలకు దారితీసింది. కొత్తగా ఏర్పాటు చేసిన కమిటీల్లో అన్యాయానికి గురయ్యామని భావించిన పలువురు సీనియర్ టిడిపి కార్యకర్తలు, గ్రామస్థాయి నాయకులు ప్రారంభ కార్యక్రమంలోనే ఆగ్రహం వ్యక్తం చేశారు. కష్టకాలంలో పార్టీ కోసం పనిచేసిన తమను పక్కన పెట్టి, ఇటీవలే వలస వచ్చిన నేతలకు పదవులు కట్టబెట్టారంటూ ఎమ్మెల్యే ఎదుటే వాగ్వివాదానికి దిగారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, నియోజకవర్గ పరిశీలకుడు వై.యేసుదాసు వారిని శాంతింపజేశారు. టిడిపి క్రమశిక్షణ గల పార్టీ అని, పార్టీ నిర్ణయాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రమాణ స్వీకారంలో అంతర్గత విభేదాలతో కాసేపు ఉద్రిక్తంగా మారిన పరిస్థితి అక్కడ కనిపించింది.

నాయకులను నిలదీస్తున్న తెలుగుదేశం కార్యకర్తలు

అంగన్వాడీ సెంటర్లను బలోపేతం చేయాలి

నేడు, డిసెంబర్ 12న ధర్నాలను జయప్రదం చేయండి

మాట్లాడుతున్న యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగశేషు

ప్రజాశక్తి-అనకాపల్లి : అంగన్వాడీ సెంటర్లను బలోపేతం చేయాలని, ఐసిడిఎస్‌కు నిధులు పెంచాలని, ఐదు సంవత్సరాలలోపు పిల్లల్ని అంగన్వాడీ సెంటర్లలో ఉంచే విధంగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాలని, అదనపు పనులను అప్పగించకూడదని డిమాండ్ చేస్తూ ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ఈ నెల 14న సచివాలయాలు, డిసెంబర్ 12న జిల్లా కలెక్టర్ కార్యాలయాలు వద్ద జరుగు ధర్నాలను జయప్రదం చేయాలని యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మజ్జి నాగశేషు పిలుపునిచ్చారు. సంఘం జిల్లా అధ్యక్షురాలు ఎం దుర్గారాణి అధ్యక్షతన దొడ్డి రాము నాయుడు భవనంలో గురువారం జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో మాట్లాడుతూ ఐసిడిఎస్ లక్ష్యం నిర్వీర్యమవుతుందని, ప్రీస్కూల్ నిర్వహణకు అడ్డంకిగా అనేక పనులను అప్పగిస్తున్నారని, ఆన్లైన్ పనులతో పని భారం విపరీతంగా పెరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడి సెంటర్లో పిల్లలకు పాఠాలు చెప్పడానికి సమయం ఉండడం లేదన్నారు. ప్రైవేటు స్కూల్లో ఆరు సంవత్సరాల లోపు పిల్లల్ని జాయిన్ చేయకుండా ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పిల్లలకి ఇస్తున్న మెనూ పెంచాలని, అంగన్వాడీల నిర్వహణకు కొత్త మొబైల్ ఫోన్లు ఇవ్వాలని, కనీస వేతనం రూ.26,000 అమలు చేయాలని డిమాండ్ డిమాండ్ చేశారు. సమావేశంలో సంఘం జిల్లా కోశాధికారి వివి రమణమ్మ, మహాలక్ష్మి, వరలక్ష్మి సత్యవేణి, భవాని, జయలక్ష్మి పాల్గొన్నారు.

జెండర్ రిసోర్స్ కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-కె.కోటపాడు : స్థానిక వెలుగు కార్యాలయంలో మహిళా సంఘం సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన జెండర్ రిసోర్స్ కేంద్రాన్ని స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాలు గ్రామ సంఘాల్లో ఉన్న మహిళలకు సంబంధించిన సమస్యలు చర్చించడానికి ఈ కేంద్రాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. కార్యక్రమంలో డిఆర్డిఏ ప్రాజెక్టు మేనేజర్ రత్నప్రభ, ఎంపీడీవో సాంబశివరావు, తహసిల్దార్ భుజంగరావు, టిడిపి మండల అధ్యక్షులు రొంగలి మహేష్, వెలుగు ఏపిఎం చినబాబు, సిసి వెంకటరావు, రాంబాబు పాల్గొన్నారు.

జెండర్ రిసోర్స్ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండారు

పెండింగ్ కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలి

జిల్లా ఎస్‌పి తుహిన్ సిన్హా

ప్రజాశక్తి-అనకాపల్లి : పెండింగ్ ఎన్‌డిపిఎస్ కేసుల విషయంలో దర్యాప్తు వేగవంతం చేయాలని, అరెస్ట్ అయిన నిందితులతో ఛార్జ్‌షీట్ వెయ్యాలని జిల్లా ఎస్పి తుహిన్ సిన్హా ఆదేశించారు. అదే కేసులో తప్పించుకు తిరుగుతున్న నిందితులు అరెస్టయిన వెంటనే స్పిట్ చార్జ్‌షీట్ వేయాలన్నారు. ప్రొసీజర్ ప్రకారం కోర్టులలో శిక్షలు పడేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆధ్వర్యంలో గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. గత నెలలో నమోదైన వివిధ నేరల కేసులపై దర్యాప్తు పురోగతి, పెండింగ్ వారెంట్లు, తరచూ నేరాలకు పాల్పడుతున్న నేరగాళ్లపై పర్యవేక్షణ, ఎన్‌డిపిఎస్ కేసుల అనుసరణ, సైబర్ నేరాలు, ఎస్సీ ఎస్టీ పోక్సో కేసులు, సోషల్ మీడియా కేసులు, ట్రాఫిక్ అమలు చర్యలు తదితర అంశాలపై విపులంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సైబర్ క్రైమ్ కేసుల విషయంలో బాధితులకు వెంటనే స్పందించడం, డబ్బు ఫ్రీజింగ్ ప్రక్రియ వేగవంతం చేయడం, 1930 హెల్ప్‌లైన్ ప్రచారం మరింత బలపరచాలని తెలిపారు. అనంతరం ప్రతిభ కనబరిచిన జిల్లా అధికారులు అదనపు ఎస్పీ ఎల్.మోహనరావు, అనకాపల్లి డీఎస్పీ ఎం.శ్రావణి, నర్సీపట్నం డీఎస్పీ పి.శ్రీనివాసరావు, ఇన్స్పెక్టర్లు బెండి వెంకటరావు, ఆర్.మల్లికార్జునరావు, ఎల్.రేవతమ్మ, పి.అప్పలరాజు, టి.విజయ, ఎల్.మన్మధరావు, ఎస్సైలు, సిబ్బంది మొత్తం 44 మందికి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ప్రశంసా పత్రాలు అందించి అభినందనలు తెలియజేశారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్, పరవాడ డీఎస్పీ వి.విష్ణు స్వరూప్, ఉమెన్ పోలీస్ స్టేషన్ డీఎస్పీ ఈ.శ్రీనివాసులు, లీగల్ అడ్వైజర్ రాఘవరావు, ఇన్స్పెక్టర్లు, ఎస్ఐలు పాల్గొన్నారు.

రామునాయుడుకు కన్నీటి వీడ్కోలు

నివాళి అర్పిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-గొలుగొండ:సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ మాకిరెడ్డి రామునాయుడు అంత్యక్రియలు గురువారం ఆయన స్వగ్రామం గొలుగొండ మండలం చోద్యం గ్రామంలో జరిగాయి. చోద్యం సెంటర్ నుండి అంతిమయాత్ర జోహార్లు అర్పిస్తూ సాగింది. అనంతరం దహన సంస్కారాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర, జాతీయ సమితి సభ్యులు జెవి.

పలువురు నివాళి

సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ ఎర్రమనాయుడు తాను యువజన రంగంలో జిల్లా రాష్ట్ర నాయకత్వంలో పనిచేశామన్నారు. రామునాయుడు చిన్న వయసు నుండి యువజన రంగం, ప్రజానాట్య మండలిలో మంచి పేరు సంపాదించారన్నారు. పార్టీ, ప్రజాసంఘాల్లో ఉన్నతమైన పదవులు పొందారన్నారు. ప్రజా సమస్యలపై చాలా చాకచక్యంగా వ్యవహరించి మాట్లాడి మెప్పించడం ఆయనకే సాటి అని కొనియాడారు.జిల్లా కార్యదర్శి పదవి బాధ్యతలు చేపట్టి ఆరు నెలలకే అకాల మరణం పార్టీకి తీరని లోటన్నారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేశారు.సిపిఐ ఆంధ్రప్రదేశ్‌రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, కార్యదర్శులు సంతాపం తెలిపారు. రామునాయుడుకి నివాళి అర్పించిన వారిలో సిపిఐ రాష్ట్ర నాయకులు బాలేపల్లి వెంకటరమణ, జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు, ఉమ్మడి విశాఖ జిల్లా కార్యదర్శులు పొట్టిక సత్యనారాయణ, పైడిరాజు, జిల్లా నాయకులు, సిపిఎం నాయకులు, ఇతర పార్టీ శ్రేణులు, జడ్పిటిసి సుర్ల గిరిబాబు, సర్పంచ్ ఆదపురెడ్డి గోపి, నల్లబెల్లి శ్రీను, సర్పంచులు, ఎంపిటిసీలు, సిపిఐ మండల కార్యదర్శి జి.రాధాకృష్ణ తదితరులు ఉన్నారు.

రామునాయుడుకు సిపిఎం నివాళి

సిపిఐ జిల్లా కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు పార్థివ దేహానికి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అడిగర్ల రాజు, సీనియర్ నాయకులు సాపిరెడ్డి నారాయణమూర్తి, ఎల్.గౌరి, ఈరెల్లి చిరంజీవి, వి.కన్నబాబులు ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యులు అడిగర్ల రాజు మాట్లాడుతూ, కామ్రేడ్ రామునాయుడు మృతి వామపక్ష ఉద్యమానికి తీరని లోటన్నారు. రైతులు, కార్మికులు, పేదల పక్షాన అనేక ఉద్యమాలు నడపారని చెప్పారు. సిపిఐ రాష్ట్ర నాయకులు జెవి. సత్యనారాయణమూర్తి, జిల్లా నాయకులు బాలేపల్లి వెంకటరమణ తదితరులు నివాళి అర్పించారు.

నీటిని తోడివేయిస్తున్న సర్పంచ్

పంచాయతీ భవనం వద్ద నీరు తొలగింపు

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట:మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న గ్రామ పంచాయతీ భవనం చుట్టూ చేరిన నీటిని స్థానిక సర్పంచి సుంకర లక్ష్మీ ఆధ్వర్యంలో గురువారం పంచాయతీ సిబ్బంది తొలగించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నిర్మాణంలో ఉన్న భవనం చుట్టూ నీరు అధికంగా చేరింది. దీంతో, దోమల పెరగడంతో సదరు నీటిని తొలగించే విధంగా ఏర్పాట్లు చేశారు. కాలువల తవ్వించి నీరు నిలువ వుండకుండా చర్యలు తీసుకున్నారు. కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు దొంకిన అప్పలనాయుడు, పంచాయతీ కార్యదర్శి వెంకటస్వామి శ్రీను పాల్గొన్నారు.

వాటర్ ట్యాంకు నిర్మాణ లోపాలపై విచారణ

ప్రజాశక్తి-ఎస్.రాయవరం: మండలంలోని పెట్టు గోళ్ళపల్లి గ్రామంలో నిర్మించిన నూతన వాటర్ ట్యాంక్ నిర్మాణంలో లోపాలపై ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజనీరింగ్ అధికారులు విచారణ చేపట్టారు. గురువారం సాయంత్రం పెట్టుగోళ్లపల్లి గ్రామానికి వచ్చిన ఇంజనీరింగ్ బృందం వాటర్ ట్యాంక్ లీకేజీలను పరిశీలించారు. అనంతరం గుత్తేదారును గ్రామ సర్పంచ్ మరియు ఇతర అధికారులతో కలిసి పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం అక్కడ ఉన్న పరిస్థితిని ట్యాంక్ నిర్మాణంలో జరిగిన లోపాలను పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు ఆర్డబ్ల్యూఎస్ చీఫ్ ఇంజనీరింగ్ అధికారి ఇషన్ బాషా తెలిపారు. నిన్న బుధవారం రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనితచే ప్రారంభం కావలసిన వాటర్ ట్యాంకు ఆమె ప్రారంభించే లోపు నాణ్యత లోపాలను గుర్తించే వెంటనే గుత్తేదారును మందలించిన విషయం విధితమే. దీంతో అధికారులు హటాహుటిన ఈ అంశంపై చర్యలు చేపట్టారు. ఈ

విచారణ చేపడుతున్న అధికారులు

ట్యాంకు నిర్మాణం గుత్తేదారులోపమా లేక స్థానిక అధికారుల నిర్లక్ష్యమా లేక మామూళ్ల మంత్రమా అనేది తెలియాల్సి ఉంది. ఉన్నతాధికారుల నుండి నివేదిక వచ్చిన తర్వాత పూర్తి వివరాలు తెలియజేస్తామని ఇంజనీరింగ్ అధికారులు తెలపడం గమనార్హం. వీరితో పాటు గ్రామ సర్పంచ్ అల్లు నరసింహమూర్తి,రామస్వామి ఎస్ సీ మరియు అధికారులు పాల్గొన్నారు.

గ్రంథాలయ వారోత్సవాలను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి- మాడుగుల:ఈనెల 14 నుండి 20వ తేదీ వరకు జరిగే 58వ గ్రంథాలయ వారోత్సవాలలో గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని గ్రంథాలయ శాఖ అధికారి ఎడ్ల వెంకటేశ్వర్లు కోరారు. 14వ బాలల దినోత్సవం, 15న పుస్తక ప్రదర్శన, 16న గ్రంథాలయ రంగంలో కృషి చేసిన ప్రముఖుల ప్రసంగం 3,4 తరగతుల విద్యార్థులకు మ్యూజికల్ చైర్ పోటీలు,17 న జాతీయ నాయకులపై వివరణ, రీడింగ్ పోటీలు, 18 న గ్రంథాలయాలపై చర్చ, దేశభక్తి పాటల పోటీలు, 19న , ఇందిరాగాంధీ చిత్రపటం ఆవిష్కరణ, 20న విజేతలకు బహుమతుల ప్రధానం అందజేస్తున్నట్లు తెలిపారు.

రోలుగుంట:రోలుగుంట శాఖ గ్రంథాలయంలో ఈ నెల 14వ తేదీ నుంచి 20వరకు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయాధికారి ఎన్.రాజబాబు తెలిపారు. గురువారం వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఆహ్వాన పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయాధికారి మాట్లాడుతూ, 14న బాలల దినోత్సవం, చాచా నెహ్రూ జయంతి, మ్యూజికల్ చైర్ గేమ్, లెమన్, స్పూన్ గేమ్, 15న వ్యాసరచన పోటీలు, పుస్తక ప్రదర్శన, 16న రంగవల్లి పోటీ, 17న చిత్రలేఖన పోటీలు, 18న గ్రంథాలయ పితామహులకు నివాళి, 19న క్విజ్ కాంపిటేషన్, 20న వారోత్సవాల ముగింపు సభ నిర్వహిస్తామన్నారు.

నక్కపల్లి:మండలంలో చినదొడ్డిగల్లు శాఖ గ్రంథాలయంలో ఈనెల 14 నుండి 20 వ తేదీ వరకు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసామని గ్రంథాలయ అధికారి జనార్దన్ తెలిపారు. ఆదిత్య డిగ్రీ కళాశాల (తుని) ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ లో భాగంగా విద్యార్థులు, కళాశాల సిబ్బంది గ్రంథాలయాన్ని ముస్తాబు చేసారు. విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించి, పోటీల్లో గెలుపొందిన వారందరికీ ఈనెల 20న బహుమతులు అందజేయనున్నట్లు వెల్లడించారు.

అనకాపల్లి : ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు జరిగే జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేయాలని కోరుతూ మండలంలోని తుమ్మపాల రావిశాస్త్రి సాహిత్య సమాలోచన, శాఖ గ్రంథాలయ సిబ్బంది గురువారం గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారోత్సవాల కన్వీనర్ ఆళ్ల గోవిందరావు, కో కన్వీనర్ పెతకంశెట్టి బలరాం, గ్రంథాలయ అధికారి ఎం.పద్మావతి మాట్లాడుతూ 14న ప్రారంభ సభ, 15న వెంకటేశం ఇంగ్లీష్ చదువు లఘు నాటిక, నాకు నచ్చిన రచయితపై ఉపన్యాసం, 16న ఎత్తుగడ లఘు నాటిక, నేటి హీన సంస్కృతి మనం చూపే పరిష్కారం ఉపన్యాసం, 17న లఘు నాటిక, ఉపన్యాసం, 18న లఘు నాటిక, ఉపన్యాసం, 19న హింస అహింస లఘు నాటిక, ఉపన్యాసం, 20న గ్రంథాలయ ఉద్యమం ఉపన్యాసం ఉంటాయని తెలిపారు.

అనకాపల్లి : ప్రభుత్వ శాఖవీధి గ్రేడ్-1 శాఖా గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాల కరపత్రాలను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రంథాలయాధికారి కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ 15న పుస్తక ప్రదర్శన, 16న వ్యాసరచన పోటీలు, 17న కవి సమ్మేళనం, 18న డిబేట్ పోటీలు, 19న వికలాంగులకు దేశభక్తి గీతాల పోటీలు, 20న విజేతలకు బహుమతుల ప్రదానం ఉంటుందని తెలిపారు. సిద్ధార్థ సోషల్ సర్వీస్, కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు బల్లానాగభూషణం పాల్గొన్నారు.

యలమంచిలి : యలమంచిలి శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభమౌతాయని గ్రాంథాలయాధికారి వి.ఆనంద్ తెలిపారు. 14న ప్రారంభ కార్యక్రమం, 15న పుస్తక ప్రదర్శన, 16న గ్రంథాలయ ఉద్యమ పెద్దల సంస్మరణ, 17న వ్యాస రచన, వక్తృత్వ పోటీలు, 18న క్విజ్, 19న మహిళా దినోత్సవం, పాటల పోటీలు, 20న బహుమతుల ప్రదానం ఉంటుందని పేర్కొన్నారు.

తగరపువలస: స్థానిక అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఈనెల 14 నుంచి 20 వరకు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.మురళీకృష్ణ తెలిపారు.వివిధ రకాల పోటీలు, బహుమతుల ప్రదానం ఉంటుందన్నారు.

భీమునిపట్నం : స్థానిక శాఖా గ్రంథాలయంలో శుక్రవారం నుంచి గ్రంథాలయ వారోత్సవాలకు అన్నిఏర్పాట్లు చేశామని గ్రంథాలయాధికారి మహేష్ తెలిపారు. 14న వారోత్సవాలను వార్డు కార్పొరేటర్ గంటా అప్పలకొండప్రారంభిస్తారని. 15న పుస్తక ప్రదర్శన, 16న సాహిత్య సమావేశం,17 న గ్రంథాలయాల ప్రాధాన్యత పై విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు, 18న చిత్ర లేఖనం, మ్యూజికల్ చైర్ పోటీలు,19 న మహిళా దినోత్సవం,20 న అక్షరాస్యతా దినోత్సవం, ముగింపు కార్యక్రమం ఉంటాయన్నారు.

దెబ్బ తిన్న గృహాలను పరిశీలిస్తున్న ఎంపిడిఓ చైతన్య

తుపానుకు దెబ్బతిన్న గృహాల పరిశీలన

ప్రజాశక్తి -నక్కపల్లి:మండలంలోని దేవవరం, గొడిచర్ల, ఉద్దండపురం, వేంపాడు గ్రామాల్లో గురువారం ఎంపీడీవో బి చైతన్య పర్యటించారు. ఇటీవల మొంథా తుఫాన్ ప్రభావానికి దెబ్బతిన్న గృహాలను రీ వెరిఫికేషన్ చేశారు. దెబ్బతిన్న గృహాలకు సంబంధించి బాధితుల నుండి వివరాలు సేకరించారు. అనంతరం గ్రామాల్లో చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను సందర్శించారు. వర్మీ కంపోస్టు తయారీ విధానాన్ని పరిశీలించారు. గ్రామాల్లో ఎక్కడా చెత్త కుప్పలు కనిపించకూడదని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణ పట్ల నిర్లక్ష్యం వహించొద్దన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్ లు, నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా మరిడిమాంబ పండగ

ప్రజాశక్తి-ఎస్.రాయవరం:మండలంలో దార్లపూడి గ్రామంలో మరిడిమాంబ పండుగను ఘనంగా నిర్వహించారు. గురువారం ఉదయం నుండి అమ్మవారి ఆలయం వద్ద బారులు తీరారు. పసుపు కుంకుమ చీర సారెలతో అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్టు ఉత్సవ కమిటీ నిర్వాహకులు తెలిపారు. భక్తులకు అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్త్ ఏర్పాటు చేశారు.

నేటి నుండి సదరం స్లాట్ బుకింగ్

ప్రజాశక్తి-రావికమతం: ఈనెల 14 నుంచి వికలాంగులు సదరం స్లాట్ బుక్ చేసుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించినట్లు మేడివాడ జడ్పీ హైస్కూల్ ప్రత్యేక ఉపాధ్యాయుడు మహాలక్ష్మి నాయుడు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దివ్యాంగుల వైకల్య నిర్ధారణ చేసి సదరం ధ్రువపత్రాలు పొందడంకు నవంబర్, డిసెంబర్ నెలలో పరీక్షలు పరీక్షలు నిర్వహించుటకు ముందస్తు స్లాట్ లను ఈనెల 14వ తేదీ నుండి గ్రామ, వార్డు సచివాలయం, మీ సేవ కేంద్రాల్లో నమోదు చేయించుకోవచ్చు అని తెలిపారు. నవంబర్, డిసెంబర్ 2025 రెండు నెలలకుగాను సదరం స్లాట్ బుకింగ్ ఈనెల 14వ తేదీ నుండి ప్రారంభించడం జరుగుతుందని, సదరం సర్టిఫికెట్లు పొందని దివ్యాంగులు సదరం స్లాట్ లు బుక్ చేసుకోవాలని అన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యం

ప్రజాశక్తి -గొలుగొండ:త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా జనసైనికులు పని చేయాలని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ రాజాన వీర సూర్యచంద్ర పిలుపు నిచ్చారు.

మాట్లాడుతున్న సూర్యచంద్ర

గొలుగొండలో గురువారం మండల జనసేన అధ్యక్షులు గండెం దొరబాబు ఆధ్వర్యంలో మండల నాయకులు, కార్యకర్తలు, జనసైనికులతో ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ, కూటమిలోని పార్టీలు సమిష్టి ఆలోచనలతో ఒకే గళం వినిపించాలని సూచించారు. గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి ప్రజలతో మమేకం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, చోద్యం పీఏసీఎస్ డైరెక్టర్ రేగుబళ్ల శివ, నర్సీపట్నం మార్కెట్ యార్డు డైరెక్టర్ సలాదుల ప్రసాద్ బాబు, దేవి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బోయిన చిరంజీవి, గొలుగొండ మండల యూత్ అధ్యక్షులు వాసం వెంకటేష్, బుంగా రామకృష్ణ, పరవాడ బాబురావు తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీ చేపడుతున్న పోలీసులు, విద్యార్థులు

డ్రగ్స్ అనర్థాలపై ర్యాలీ

ప్రజాశక్తి -ఎస్.రాయవరం: డ్రగ్స్‌తో అనర్థాలపై పాయకరావుపేటలో ప్రారంభమైన సైకిల్ ర్యాలీ గురువారం ఉదయం అడ్డరోడ్డు జంక్షన్ నుండి పెద్ద గుమ్ములూరు, చిన్న గుమ్ములూరు, దార్లపూడి మీదుగా కోటవురట్ల చేరుకుంటుందని సీఐ రామకృష్ణ తెలిపారు. ఈ ర్యాలీ ద్వారా యువతలో డ్రగ్స్‌తో అనర్థాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా డ్రగ్స్ రహిత ఆంధ్ర ప్రదేశ్ ను తీర్చిదిద్దే దిశలో భాగంగా ఏర్పాటు చేసిన ఈగల్ టీం ద్వారా ఐదు ర్యాలీ జరుగుతుందన్నారు. పాయకరావుపేట నుండి ఇచ్ఛాపురం వరకు వెళ్లే ఈ ర్యాలీలో వివిధ గ్రామాలలో యువతకు, విద్యార్థులకు, ప్రజలకు డ్రగ్స్‌తో వాటిల్లే ముప్పు పట్ల అవగాహన కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. పెద్దగుమ్ములూరు, చిన్న గుమ్ములూరు, దార్లపూడి జంక్షన్‌లలో ర్యాలీకి విద్యార్థులు ఆహ్వానం పలికారు ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై విబీషణరావు, ఎస్ రాయవరం ఎంఈఓ కర్రీ శ్రీరామ్మూర్తి, జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు ప్రసాదు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి-గొలుగొండ:విజయవాడలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీల్లో గొలుగొండ మండలం గుండుపాల ఉన్నత పాఠశాల విద్యార్థిని కుండల దీక్షణ గోల్డ్ మెడల్ సాధించి, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. జనవరి 10 నుంచి ఢిల్లీలో జరగనున్న జాతీయ స్థాయి రెజ్లింగ్ పోటీలలో పాల్గొననుంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్.శ్రీనివాసరావు మాట్లాడుతూ, జాతీయ స్థాయి పోటీల్లో సత్తాచాటి మంచి పేరు తీసుకు రావాలన్నారు.

దీక్షణ

అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్

హెచ్ఐవిపై అవగాహన

ప్రజాశక్తి -ఎస్.రాయవరం:ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, జిల్లా ఎయుడ్స్ నియంత్రణ సంస్థ, చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ ఆధ్వర్యంలో మండలంలో రేవు పోలవరం గ్రామంలో విలేజ్ లెవెల్ మీటింగ్ నిర్వహించారు. జోనల్ సూపర్వైజర్ డి రమణ మాట్లాడుతూ, హెచ్.ఐ.వి పరీక్షలు చేసుకోవాలన్నారు. గ్రామాలలో ఉన్న హెచ్.ఐ.వి వ్యాధి గ్రస్థుల పట్ల వివక్షత చూపకుండా వారికి సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. మెడికల్ ఆఫీసర్ హిమబిందు గ్రామంలో సీజన్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ప్రశాంతి, కుమారి, లింక్ వర్కర్ షేక్ నసీమా, ఆశ కార్యకర్తలు అప్పలనరస, సత్యవతి పాల్గొన్నారు.

ఏజెన్సీలో పెరిగిన చలి

ప్రజాశక్తి-డుంబ్రిగుడ:గత రెండు రోజుల నుంచి ఏజెన్సీలో చలి తీవ్రత పెరిగింది. సాయంత్రం నుంచి తెల్లవార్లు వరకు మంచు వేసి చలి వేస్తుండటంతో గిరిజనులు మంటలు వేసుకొని చలి కాస్తున్నారు. మండలంలో గురువారం చలి తీవ్రత ఎక్కువ అవ్వడంతో గిరిజనులు అవస్థలు పడ్డారు.

బల్క్ డ్రగ్‌ను తరిమికొట్టాలి

గంగమ్మ తల్లికి మత్స్యకారుల పూజలు

ప్రజాశక్తి -నక్కపల్లి:సముద్ర తీర ప్రాంతంలో విషతుల్యమైన బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యోచిస్తుంది.. దీనిని తిప్పి కొట్టి మమ్మల్ని అందరినీ రక్షించమ్మా అని మత్స్యకారులు గంగమ్మ తల్లిని వేడుకున్నారు. మండలంలో మత్స్యకార గ్రామమైన రాజయ్యపేటలో బల్క్ డ్రగ్ ను వ్యతిరేకిస్తూ మత్స్యకారులు తలపెట్టిన శాంతియుత రిలే దీక్షలు గురువారం నాటికి 61 వ రోజుకు చేరింది. మత్స్యకార పెద్దలు, మహిళలు, యువకులు ముందుగా గ్రామ దేవతలు నూకతాత, భాగిర్తమ్మ కు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సముద్ర తీరానికి తరలివెళ్లి గంగమ్మ తల్లికి జలాభిషేకం చేసారు. బల్క్ డ్రగ్ ఏర్పాటు చేస్తే తమ ఉపాధికి, ఉనికికి ప్రమాదం వాటిల్లే పరిస్థితి నెలకొంటుందని, రద్దు చేయాలని కోరుతూ గ్రామ దేవతలను వేడుకున్నారు. 61 రోజుల నుండి ఉపాధికి దూరమై ఆకలితో అలమటిస్తూ బల్క్ డ్రగ్ పై పోరును కొనసాగిస్తున్నామని, అయినప్పటికీ తమ ఆకలి కేకలు ప్రభుత్వానికి పట్టలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సముద్రమే తమ జీవనాధారమని, సముద్రం నుండి దూరం చేయొద్దన్నారు. చేపల వేట తప్ప మరే వృత్తి తమకు తెలియదని, తరతరాలుగా సముద్రాన్ని నమ్ముకుని జీవనం సాగిస్తున్నామన్నారు.ఇప్పటికే హెటిరో కంపెనీ రసాయన వ్యర్థ జలాలు సముద్రంలో కలవడంతో

గంగమ్మ తల్లికి పూజలు చేస్తున్న మత్స్యకారులు

మత్స్య సంపద ఉత్పత్తి తగ్గిపోవడంతో, పూట గడవని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేసారు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వం బల్క్ డ్రగ్ ఏర్పాటుకు తలపెట్టిందని, దీనిని తామంతా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. బల్క్ డ్రగ్ ఏర్పాటు చేస్తే తమ జీవితాలు సర్వనాశనం అవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. బల్క్ డ్రగ్ రద్దు చేసే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని మత్స్యకారులు ముక్తకంఠంతో తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార నాయకులు మైలపల్లి మహేష్ బాబు, పిక్కి తాతీలు, మైలపల్లి బైరాగి రాజు, గోసల సోమేశ్వరరావు, చేపల సోమేష్, కె.కాశీ, ఎ.వెంకటేష్,పి.మాధవ, డి.బలరాం,కోడా కాశీరావు, పి.పైడితల్లి,వసంతమ్మ పాల్గొన్నారు.

పరీక్షిస్తున్న వైద్యురాలు

ఉచిత నేత్ర వైద్య శిబిరం

ప్రజాశక్తి-చీడికాడ:హెల్ప్ ఫుల్ హ్యాండ్స్ సామాజిక వారధి స్వచ్ఛంద సేవా సంస్థ, శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో మండలంలోని కోనాం గ్రామంలో మెగా ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. పరిసర గ్రామాల నుండి 70 మంది కంటి పరీక్షలకు హాజరవ్వగా 25 మందిని కంటి ఆపరేషన్ కోసం గుర్తించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సలుగు ఈశ్వరమ్మ, మత్స్యకార సంఘం మాజీ ప్రెసిడెంట్ తాతయ్యలు, హెల్ప్ ఫుల్ హ్యాండ్స్ సామాజిక వారధి అధ్యక్షులు ఎ.రమణ, ,శంకర్ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ సతీష్, సిబ్బంది పాల్గొన్నారు..

అర్చకునిపై దాడి చేసిన వారిని శిక్షించాలి

ప్రజాశక్తి -నక్కపల్లి:ఎస్.రాయవరం మండలం ఏటికొప్పాకలో ఇటీవల జాతర సందర్భంగా శివాలయం అర్చకుడు ఆచంట మణికంఠ శర్మ పై దాడి చేసి గాయపరిచిన వారిపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని నక్కపల్లి, ఎస్ రాయవరం తాలూకా బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు డిమాండ్ చేశారు. అడ్డరోడ్డులో బాధితుడు మణికంఠను గురువారం సంఘ ప్రతినిధులు కలిసి ఆయన ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సంఘ ప్రతినిధులు డీవి రామారావు, గొట్టుముక్కల ప్రసాదాచార్యులు, దేవుల శర్మ, దేవులపల్లి బాబి, ప్రణవ్ రామ్ తదితరులు

పరామర్శిస్తున్న సంఘం ప్రతినిధులు

మాట్లాడుతూ, అర్చకులపై అల్లరి మూకలు దాడి చేయడాన్ని ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆలయ కమిటీ, గ్రామ పెద్దలు తక్షణమే ఈ ఘటనపై స్పందించి పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. ణికంఠ శర్మను పరామర్శించిన వారిలో బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు చినబాబి, ఏ. రామకృష్ణ, సత్యభాస్కర ప్రసాద్, పండు శర్మ, భగవాన్, మూర్తి,రవి, బాబ్జి ఉన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

ప్రజాశక్తి- మాడుగుల:మండలంలో ఎం. కోడూరు గ్రామంలో నూతనంగా నిర్మాణం చేపడుతున్న ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయానికి అదే గ్రామానికి చెందిన సిద్ధ దేవుళ్ళ సంతోషి దంపతులు 50 వేల 516 రూపాయలు నగదును విరాళంగా అందించారు. మాడుగుల శతకం పట్టు వద్ద ఉన్న రాజు స్వామి పీటకం స్వాములు 28 వేలు రూపాయలను ఆలయ నిర్మాణంకు ధర్మశాస్త్ర సేవా సంఘం సభ్యులకు అందజేశారు.

భాగస్వామ్య సదస్సుకు కట్టుదిట్టమైన భద్రత

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ఈ నెల 14, 15 తేదీల్లో విశాఖపట్నం నగరంలో అంతర్జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మకంగా జరగనున్న సిఐఐ భాగస్వామ్య సదస్సు భద్రతా ఏర్పాట్లను డిజిపి హరీష్ కుమార్ గుప్తా, నగర పోలీసు కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి గురువారం స్వయంగా పరిశీలించారు. సదస్సు భద్రతా చర్యలను, పర్యవేక్షణ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక కమాండ్ అండ్ కంట్రోల్ రూమ్‌ను వారు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకూ తావు లేకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ సదస్సు భద్రత కోసం సుమారు 2300 మంది పోలీసు సిబ్బంది విధుల్లో ఉన్నట్టు తెలియజేశారు. ఇదిలా ఉండగా సదస్సు జరిగే ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కాలేజ్ గ్రౌండ్స్ ప్రాంగణంతో పాటు నగరంలోని ముఖ్య ప్రాంతాలన్నింటినీ నిరంతరం పర్యవేక్షించేందుకు కట్టుదిట్టమైన నిఘా ఏర్పాట్లు చేశారు. డ్రోన్లు, సీసీ టీవీ కెమెరాలు, బాడీ వార్న్ కెమెరాల వంటి ఆధునిక సాంకేతిక పరికరాలను ఉపయోగించి కమాండ్ అండ్ కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. సదస్సుకు హాజరయ్యే ప్రతినిధులకు వసతి కల్పించే హోటళ్లు, హెలిపాడ్ ప్రాంతాలు, సదస్సు ప్రాంగణం వద్ద స్నిఫర్ డాగ్ స్క్వాడ్‌లు, బాంబు స్క్వాడ్‌లతో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. నగరానికి విచ్చేసే దేశ విదేశాల ప్రతినిధులు, పారిశ్రామిక వేత్తలు, మరియు ప్రముఖుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ నిరంతర నిఘా ఉంచారు.

ట్రాఫిక్ నిర్వహణ

సదస్సుకు వచ్చే ప్రతినిధులకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా సమయానికి ప్రాంగణానికి చేరుకునేలా సహాయపడటానికి సరికొత్త మొబైల్ యాప్‌ను అందుబాటులోకి తెచ్చారు. నగరంలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని హోటల్స్, లాడ్జీలు, రిసార్టులు, గెస్ట్ హౌస్‌లలో పోలీసులు నిరంతర తనిఖీలు నిర్వహిస్తున్నారు. బందోబస్తును పలు కేటగిరీలుగా విభజించి, ప్రతి విభాగానికి ఒక ఉన్నతాధికారిని పర్యవేక్షణాధికారిగా నియమించారు. నగరంలోని ముఖ్య ప్రాంతాలలో పికెట్స్, గార్డులను ఏర్పాటు చేసి వాహనాలను తనిఖీ చేస్తున్నారు. నగరంలో ట్రాఫిక్ సజావుగా సాగేందుకు అస్త్రం యాప్‌ను వినియోగిస్తున్నారు.

భద్రతా ఏర్పాట్లను పరిశీలిస్తున్న డిజిపి, సిపి

వరిలో తెగుళ్లపై అవగాహన

ప్రజాశక్తి-గొలుగొండ:మండలంలోని గుండుపాల కొత్తూరు గ్రామంలో మండల వ్యవసాయాధికారి కే.సుధారాణి ఆధ్వర్యంలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన కొండెంపూడి వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ రాజ్‌కుమార్, నర్సీపట్నం వ్యవసాయ శాఖ డైరెక్టర్ శ్రీదేవి వరి పొట్ట దశలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. వరి పొట్ట దశ నుంచి గింజ తయారవడం, పంట కోత కొచ్చే సమయం వరకు మధ్య కాలంలో తెగుళ్ల వ్యాప్తి జరుగుతుందన్నారు. రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం అపరాల సాగుపై అవగాహన కల్పించారు.

మాట్లాడుతున్న ఎఒ

సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-డుంబ్రిగుడ: మండలంలోని గసబ పంచాయతీ నువ్వగూడ గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు స్థానిక పంచాయతీ సిపిఎం సర్పంచ్ పి.సునీత శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ, పంచాయతీ నిధులతో గ్రామాల్లో జోరుగా అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు.

అధికారుల వన మహోత్సవం

ప్రజాశక్తి-గొలుగొండ: మండలంలోని దారమఠంలో మండల పరిషత్ అధికారుల ఆధ్వర్యంలో కార్తీక మాస వన మహోత్సవం ఏర్పాటు చేశారు. ఎంపిడిఓ ఉలబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అన్ని శాఖల అధికారులు సహాయ సిబ్బంది ఈ పిక్నిక్‌లో సందడి చేశారు. శాఖల అధికారులు వారి వారి శాఖల పనితీరులో బిజీగా ఉన్నప్పటికీ ఇలా ఒకచోట కలిసే అవకాశం రావడం సంతోషమని ఎంపిడిఓ శ్రీనివాసరావు అన్నారు. ఎంఈఓ-1 సత్యనారాయణ, డిప్యూటీ తహశీల్దార్ చైన్లు, ఐసిడిఎస్ సిడిపిఓ శ్రీగౌరీ, పంచాయతీ డెవలప్మెంట్ అధికారులు పాల్గొని సందడిగా గడిపారు.

సన్మానిస్తున్న ఉద్యోగులు